పెన్ పవర్
తెలంగాణ రౌండప్




- స్థలం చిన్నగా..! అంతస్తులు ఎక్కువగా..
- బిల్డర్ కక్కుర్తితో..! ప్రమాదంలో ప్రజలు..!
- రంధ్రాలు చేసి వదిలేశారు సరే..! పూడ్చేది ఎంతసేపు..? మీ ఉద్దేశం కూడా అదేనా..?

# చర్యలు శభాష్..!

## 57 గజాల్లో "స్టిల్ట్+4" నిర్మాణం..!



గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలో 57 గజాల్లో.. అక్రమ నిర్మాణం..

- మీ స్థానిక చైన్‌మెన్‌కి ఈ వ్యవహారం తెలియకుండా సాధ్యమేనా..?
- చైన్‌మెన్ క్లాస్‌మేట్ "బిల్డర్ నాగార్జున" నిర్మాణంపై నేటికీ చర్యల్లేవు..?
- సమీపంలోనే చైన్‌మెన్ నివాసం.. ఇది తెలియకుండా ఉంటుందా..?అని ప్రశ్నలు..
- విధులు విస్మరించి.. నిధుల వేటలో ఉన్నాడా..? అంటూ స్థానికుల ఆరోపణ..

- అనుమతులపై పొంతన లేని ప్రెస్‌నోట్..? స్టిల్ట్+1..? - స్టిల్ట్+2..? ఏది నిజం..?
- బహుదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనిలో టౌన్‌ప్లానింగ్ చర్యలపై ప్రశ్నలు..?
- పర్మిషన్‌లు మంజూరు చేసిన టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణ శూన్యం..
- 57 గజాల స్థలమంటున్న స్థానికులు.. ఇంత చిన్న స్థలంలో నిర్మాణంపై ప్రశ్నలు..?
- చర్యల తర్వాత మళ్లీ నిర్మాణ పనులు.. బౌరంపేట్‌లో పనులు షురూ..

-4లో



57 గజాల్లో చర్యలు చేపట్టిన,నిర్మాణం.. పక్కింటికి ప్రమాదకర పరిస్థితి..

# ఔటర్‌లో అడ్డంగా దొరికారు..!

- డిసిఎంలో 426 కిలోల గంజాయితో పట్టుబడిన ముఠా..!
- ఎస్‌ఓటి మెరుపు దాడుల్లో గంజాయి దందా బట్టబయలు..
- మహిళ సహా ఆరుగురు అరెస్ట్.. పరారీలో ఇద్దరు.. ఒడిశానుంచి మహారాష్ట్రకు రవాణా.
- దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ పత్రికా సమావేశం..



- ఒడిశా గజపతి జిల్లా నుంచి గంజాయిని మహారాష్ట్రలోని సోలాపూర్‌కు రవాణా..
- డీసీఎం వాహనంలో గంజాయి తరలింపు ఎస్కార్ట్‌గా స్విఫ్ట్ కారు..!
- ఓఆర్ఆర్ ఎగ్జిట్--5, దుండిగల్ సర్వీస్ రోడ్డుపై ఎస్‌ఓటి నిఘా వాహన తనిఖీలు.
- తనిఖీల్లో ఏకంగా 426 కిలోల గంజాయి పట్టుబడినట్లు పోలీసులు వెల్లడి..
- మహిళ సహా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు..
- స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.2,28,87,350గా గుర్తింపు..
- డీసీఎం, స్విఫ్ట్ కారు, మొబైల్ ఫోన్లు, నగదు సీజ్..
- కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీ..
- ఎన్‌డీపీఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద దుండిగల్ పోలీసులు కేసు నమోదు..
- మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు..

-5లో

# సాయిబాబా నగర్ 292 డిజన్‌లో..! 'వన్ వార్డ్-ఎవ్రీ డే'..!

### సమస్యలు గుర్తించారు.. పరిష్కారం ఎప్పుడో..? ప్రశ్నిస్తున్న ప్రజలు..!


- 292వ వార్డులో ప్రజా సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన..
- 'ఆర్‌జీకే'లో యుజిడి, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలపైనే వినతులు..
- వీధిదీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్..
- నెహ్రూ చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌పై అధికారుల దృష్టికి..!
- రామ్‌లీలా మైదానానికి ఫెన్సింగ్ ఎప్పుడు..? వేస్తారని స్థానికుల ప్రశ్న..
- నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ భవన్‌ను ప్రజలకు వినియోగించాలని డిమాండ్..
- చెత్త డంపింగ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలన్న వారాల వినోద్ కుమార్..

-6 లో



# ఎమ్మెల్యే, ఎంపీ ఒత్తిడితో పట్టాలిస్తామంటే ఒప్పుకోం

## అటవీ భూములపై హైకోర్టు వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** అటవీ భూముల్లో పట్టాల జారీకి సంబంధించి రెవెన్యూ శాఖ జోక్యం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రి ఒత్తిడి తెస్తున్నారంటూ పట్టాలిస్తే అంగీకరించబోమని తేల్చి చెప్పింది. అటవీ భూముల్లో జోక్యం చేసుకునే అధికారం కలెక్టర్‌కు లేదని పేర్కొంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం రాజారాం గ్రామంలో ప్రభుత్వం తమకు పట్టాలిచ్చినా... అటవీ శాఖ అధికారులు బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారంటూ ఎం.విట్టల్, మరో 8 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ విచారణ చేపట్టారు. అటవీ భూముల్లో జోక్యం చేసుకోవడం రెవెన్యూ శాఖకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలంటూ కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నత అధికారి ఆదేశించినా కోర్టు అంగీకరించదని స్పష్టంచేశారు. అటవీ భూములకు సంబంధించి నిర్ణయం తీసుకునే అధికారం ఆ శాఖకే ఉందన్నారు. అటవీ భూముల పరిరక్షణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ గ్రామంలో పట్టాల జారీ వ్యవహారంపై నివేదిక సమర్పించాలని ఆసిఫాబాద్ కలెక్టర్‌ను ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 10కి వాయిదా వేశారు.

# చర్యలు శభాష్..!

- అధికారుల అభిమాన చైన్‌మెన్‌లు ఎక్కడ..?అంటూ లేవనెత్తుతున్న ప్రశ్నలు..
- నిర్మాణ దశలోనే అక్రమాలను గుర్తించే "చైన్‌మెన్" నిఘా వైఫల్యమా..?
- బౌరంపేట్‌లో జీం5 అంతస్తులపై చర్యలు చేపట్టారు..! పనులు చేస్తుంటే పట్టింపేది..?
- పర్యవేక్షణ విస్మరిస్తున్న చైన్‌మెన్ వ్యవస్థ, అందుకే ఈ చర్యల నిర్వాకం..
- గచ్చిబౌలి ఘటన.. సిఎంసి కమిషనర్ ఆదేశాలు లేకుంటే..! చర్యలుండేవా..?
- మొక్కుబడి చర్యలే కాదు..? నిరంతర నిఘా కూడా కావాలంటున్న స్థానికులు..

అనుమతి మంజూరులోనే అసలు ట్విస్ట్.. ఉందని స్థానికులు అంటున్నారు.. స్టిల్ట్‌ం1న..? - స్టిల్ట్‌ం2న..? 57 గజాల స్థలంలో నిర్మాణంపై స్థానికుల వాదనకు.. అధికారుల ప్రెస్‌నోట్‌కు పొంతనలేదు..? ఈ ప్రశ్నలకు అధికారులు చెప్పేదే నిజం కదా..! అన్న సమాధానం ఉండొచ్చు.. కాదనడం లేదు.. కానీ గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలో దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టిన సంబంధిత భవనానికి "స్టిల్ట్+1" పర్మిషన్ మాత్రమే ఉన్నట్లు, స్థానికులకి ఆ విభాగం సిబ్బంది చెప్పిన విషయమేనట.. ఆ 57 గజాల స్థలంలో నిర్మించిన, సదరు భవనంపై ఇప్పుడు అనుమతి వివరాలే చర్చనీయాంశంగా మారాయి.. మొత్తం 57 గజాల స్థలంలో బిల్డర్ స్టిల్ట్+1 నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకుని నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తుండగా.. అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాత్రం స్టిల్ట్+2 అనుమతి ఉన్నట్లు పేర్కొనడం గందరగోళానికి దారితీస్తోంది. వాస్తవంగా జారీ చేసిన బిల్డింగ్ పర్మిషన్ ఏంటి..? అనుమతిలో స్టిల్ట్‌ం1గా ఉందా..?, స్టిల్ట్‌ం2గా ఉందా..? 57 గజాల స్థలానికి మంజూరైన ప్లాన్ ఏమిటి..? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 19:

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గచ్చిబౌలి ప్రమాద ఘటనతో, అప్రమత్తమైన సిఎంసి కమిషనర్, అక్రమ నిర్మాణాలపై చర్యలకు, ఆదేశాలు అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చేపట్టిన కూల్చివేత చర్యలు స్వాగతించ దగినవే అయినప్పటికీ..! ఆ చర్యల్లో పారదర్శకత ఉందా..? అన్న ప్రశ్నలు కీలకంగా ఉత్పన్నం అవుతున్నాయి.. సర్కిల్ కార్యాలయం చుట్టూ కూతవేటు దూరంలోనే, ప్రమాదకర బహుళ అంతస్తులు, అక్రమ షెడ్లు, అక్రమ సెల్లార్‌లతో, 2-3 అదనపు అంతస్తులు, 2 పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మిస్తూ, ప్రభుత్వ ఖజానాకు అధికారులే అడ్డుపడి, తమ జేబుల్లోకి వేసుకుంటున్నారనే ఆరోపణలు తలెత్తుతున్నాయి..! వాటిపై చర్యల ప్రస్తావనే లేకపోవడం శోచనీయం.. ఎవరెన్ని ప్రశ్నించినా.. పత్రికల్లో వార్తలు వచ్చినా.. సంబంధిత అధికారులు-ఉన్నతాధికారులు, "దున్నపోతు మీద వాన పడిన" చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. నిత్యం ట్విట్టర్(ఎక్స్)లోనే పోస్టులు పెట్టి ప్రజల దృష్టికి తీసుకొచ్చే యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, అధికారులు.. అదే ట్విట్టర్ ద్వారా దృష్టికి తీసుకెళ్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై అనుమానాలు రేకెత్తిస్తుంది.. ఈ దందా కింది స్థాయి నుంచి, పైస్థాయి వరకు తెలిసే జరుగుతోందని తేటతెల్లం చేస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి..


గోడకు రంధ్రాలు చేసిన టౌన్‌ప్లానింగ్..


57 గజాల అక్రమ భవనంలో శ్లాబ్‌కు రంధ్రాలు.. గ్యాస్ కట్టర్‌తో కటింగ్..


గ్రీన్‌హిల్స్ కాలనీలో..ఈ అక్రమ అంతస్తులపై చర్యలేవి..? మేనేజ్ చేశాడా..?

## 57 గజాల్లో జీం4 నిర్మాణం..! అనుమతి వివరాలు..?

దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు తాజాగా శనివారం చేపట్టిన ఓ కూల్చివేతపై అనుమతుల వివరాలు పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.. బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలోని ప్లాట్ నెం.88/పార్ట్, సర్వే నం.134/పార్ట్‌లో నిర్మించిన భవనంపై అధికారులు చర్యలు చేపట్టారు. అయితే ఈ భవనం విషయంలో అనుమతి ఎన్ని అంతస్తులకు..? వాస్తవ నిర్మాణం ఎన్ని ఫ్లోర్‌లు..? అన్న అంశాలపై స్థానికులు స్పష్టత కోరుతున్నారు.. స్థానికుల వాదన ప్రకారం.. సంబంధిత భవనం మొత్తం 57 గజాల స్థలంలో నిర్మించబడిందని, బిల్డర్‌కు స్టిల్ట్+1 నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ అదనంగా 4 అంతస్తుల నిర్మాణం చేపట్టినట్లు ఆరోపిస్తున్నారు.. అయితే దుండిగల్ సర్కిల్ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాత్రం, సంబంధిత భవనానికి, "స్టిల్ట్‌ం2" అనుమతి తీసుకుని, "స్టిల్ట్‌ం4" నిర్మించినట్లు పేర్కొన్నారు.. దీంతో అసలు మంజూరైన బిల్డింగ్ పర్మిషన్, స్టిల్ట్‌ం1నా..?స్టిల్ట్+2నా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అధికారులు జారీ చేసిన పర్మిషన్, అప్రూవ్డ్ ప్లాన్, వాస్తవ నిర్మాణ వివరాలను బహిర్గతం చేస్తే ఈ గందరగోళానికి తెరపడుతుందని స్థానికులు అంటున్నారు..


బౌరంపేట్‌లో అనుమతుల్లేని జీం5 అక్రమ భవనంలో గతనెల 27న చర్యలు ఇదే భవనం..

అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం ఒకవైపు అభినందనీయమే.. అయితే కూల్చివేతలతో పాటు నిరంతర ఫీల్డ్ పర్యవేక్షణ, అనుమతుల తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలు ప్రారంభ దశలోనే అడ్డుకోవడం కూడా అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.. ఒకవైపు కూల్చివేతలు.. మరోవైపు మళ్లీ నిర్మాణాలు జరిగితే చర్యల ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారుతుందని, అక్రమ నిర్మాణాలకు శాశ్వతంగా అడ్డుకట్ట పడేలా అధికారులు పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని స్థానికులు కోరుతున్నారు..

## చర్యలు శభాష్..! కానీ నిరంతర నిఘా ఎక్కడ..?

అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.. తక్కువ గజాల స్థలాల్లో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై, అదనపు అంతస్తులు, నిబంధనల ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.. అనుమతులు ఒకలా తీసుకుని, అదనపు నిర్మాణాలు చేపడుతున్న వారిని గుర్తిస్తున్నామని అధికారులు తెలిపారు.. అయితే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టడాన్ని స్థానికులు స్వాగతిస్తున్నారు.. కానీ నిర్మాణం ప్రారంభ దశలోనే అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న పనులను ఎందుకు గుర్తించలేకపోతున్నారు.? నిర్మాణం పూర్తయ్యాక, ఈ తరహా (శ్లాబులకు రంధ్రాలు) చర్యలు చేపట్టడం వల్ల ప్రయోజనం ఎమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. అక్రమ నిర్మాణాల నియంత్రణకై నియమించిన ఔట్ సోర్సింగ్ సిబ్బంది చైన్‌మెన్‌లు ఎమయ్యారు..? అంటూ ప్రశ్నిస్తున్నారు..


బౌరంపేట్‌లో గతనెల ఆగస్టు 27న, జీం5 అక్రమ నిర్మాణం కూల్చివేతల నాటి ఫోటో..

## బౌరంపేట్‌లో కూల్చిన నిర్మాణంలో దర్జాగా పనులు..

బౌరంపేట్‌లో రెండు ఇందిరమ్మ పట్టాలతో 120 గజాల్లో, ఎలాంటి అనుమతులు లేని "జీ+5" అక్రమ భవనం విషయంలోనూ, అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లం అవుతుంది.. గతనెల(ఆగష్టు)27న దుండిగల్ టౌన్‌ప్లానింగ్ శ్లాబ్‌కు రంధ్రాలు చేశారు.. ఇంతలోనే ఓ మాజీ ప్రజాప్రతినిధి ఫోన్ వచ్చిన వెంటనే, చర్యలు చాలించి వెళ్ళిపోయారు.. సదరు నాయకుడు అధికారులతో ఏ స్థాయిలో ఒప్పందం కుదుర్చుకున్నారో తెలియదు కానీ..? చర్యలు చేపట్టిన అదే అక్రమ భవనంలో మళ్ళీ పనులు జరుగుతున్నాయని స్థానికులు, ఆరోపిస్తున్నారు.. కూల్చివేతల అనంతరం పర్యవేక్షణ వ్యవస్థ పనితీరుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

- ఒడిశా గజపతి జిల్లా నుంచి గంజాయిని మహారాష్ట్రలోని సోలాపూర్‌కు రవాణా..
- డీసీఎం వాహనంలో గంజాయి తరలింపు ఎస్కార్ట్‌గా స్విఫ్ట్ కారు..!
- ఓఆర్ఆర్ ఎగ్జిట్-5, దుండిగల్ సర్వీస్ రోడ్డుపై ఎస్ఓటి నిఘా వాహన తనిఖీలు.
- తనిఖీల్లో ఏకంగా 426 కిలోల గంజాయి పట్టుబడినట్లు పోలీసులు వెల్లడి..
- మహిళ సహా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు..
- స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.2,28,87,350గా గుర్తింపు..
- డీసీఎం, స్విఫ్ట్ కారు, మొబైల్ ఫోన్లు, నగదు సీజ్..
- కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీ..
- ఎన్‌డీపీఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద దుండిగల్ పోలీసులు కేసు నమోదు..
- మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు..



దుండిగల్ పియస్ పత్రికా సమావేశంలో, మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్..

# ఔటర్‌లో అడ్డంగా దొరికారు..!



పోలీసులకు పట్టుబడిన 426 కిలోల గంజాయిని ప్రెస్‌మీట్‌లో..

- డిసిఎంలో 426 కిలోల గంజాయితో పట్టుబడిన ముఠా..!
- ఎస్ఓటి మెరుపు దాడుల్లో గంజాయి దందా బట్టబయలు..
- మహిళ సహా ఆరుగురు అరెస్ట్.. పరారీలో ఇద్దరు.. ఒడిశానుంచి మహారాష్ట్రకు రవాణా.
- దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్ పత్రికా సమావేశం..



పోలీసులు స్వాధీన పరుచుకున్న స్విఫ్ట్ కారు..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** ఒడిశా నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు భారీగా గంజాయిని తరలిస్తున్న ముఠాను కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు.. ఔటర్ రింగ్ రోడ్డుపై నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు.. దుండిగల్ సర్వీస్ రోడ్డులో, నిఘాపెట్టి వాహనాలను తనిఖీ చేస్తుండగా భారీగా తరలిస్తున్న గంజాయి పట్టుబడింది.. ఈ తనిఖీలలో 426 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఒకరు మహిళ ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు.. దుండిగల్ పియస్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లా నుంచి సురంగిణి పరిచ్ఛ అలియాస్ సునీత,ఈ గంజాయిని సేకరించినట్లు తెలిపారు. ల. మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన నిందితులతో కలిసి గంజాయిని మహారాష్ట్రకు తరలించేందుకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో గంజాయిని ఈచర్ డీసీఎం వాహనం నంబర్ MH13BQ5332లో తరలిస్తూ, దానికి ఎస్కార్ట్‌గా సిల్వర్ కలర్ స్విఫ్ట్ కారు నంబర్ OD02D3300ను ఉపయోగించినట్లు పోలీసులు పేర్కొన్నారు..

## ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ ఆపరేషన్..

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఎస్ఓటీ సైబరాబాద్ డీసీపీ పి. శోభన్ కుమార్, మేడ్చల్ డివిజన్ ఏసీపీ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అదనపు డీసీపీ ఎ. విశ్వ ప్రసాద్, దుండిగల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. బాల్ రెడ్డి, ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ కె. నర్సింహ, దుండిగల్ పోలీస్ సిబ్బంది, ఎస్ఓటీ సిబ్బంది సమన్వయంతో నిందితులను పట్టుకున్నట్లు వెల్లడించారు.. ఈ సందర్భంగా వారి సమన్వయంతో కూడిన కృషిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించినట్లు పత్రికా సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి ఐపీఎస్ పేర్కొన్నారు.

## ఓఆర్ఆర్ ఎగ్జిట్-5 వద్ద గంజాయి పట్టివేత..

సెప్టెంబర్ 18న రాత్రి 8 గంటల సమయంలో ఓఆర్ఆర్ ఎగ్జిట్-5, దుండిగల్ సర్వీస్ రోడ్డు వద్ద ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ జోన్ పోలీసులు వాహనాలను అడ్డుకుని తనిఖీ చేశారు. డీసీఎం వాహనంలో గంజాయి ఉన్నట్లు గుర్తించి 426 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2,28,87,350 ఉంటుందని ప్రెస్‌మీట్‌లో డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు..

## గతంలోనూ ఎన్‌డీపీఎస్ కేసు..!

అరెస్ట్ అయిన సురంగిణి పరిచ్ఛ అలియాస్ సునీత భర్త రాహుల్ పరిచ్ఛ గతంలోనే ఎన్‌డీపీఎస్ కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2025లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో ప్రస్తుతం ఖమ్మం జైలులో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు..

**స్వాధీనం చేసుకున్న ఆస్తులు**

ఈ కేసులో 426 కిలోల గంజాయి, సిల్వర్ కలర్ స్విఫ్ట్ కారు నెంబర్:OD02D3300, ఈచర్ డీసీఎం వాహనం నెంబర్: వీఎ13దీూ5332, మొబైల్ ఫోన్లు, కొంత నగదును పోలీసులు స్వాధీన పరు

**ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు**

ఈ ఘటనపై దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 931/2026గా కేసు నమోదు చేశారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్--1985లోని సెక్షన్ 8(c) r/w 20(b)(ii)(C), 29 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆరుగురు అరెస్ట్..! ఇద్దరు పరారీ..!

ఈ కేసులో ఒడిశాకు చెందిన "సురంగిణి పరిచ్ఛ అలియాస్ సునీత (41)" తోపాటు మహారాష్ట్రకు చెందిన, బాలు గణపత్ కదమ్ అలియాస్ నానా (52), ఉపలబ్ధ్ మంగలేష్ భోస్లే అలియాస్ వికాస్ భోస్లే(34), సమాధాన్ గోకుల్ థోరట్ అలియాస్ సోము (30), రాజు చవాన్ (39), అరుణ్ బాబురావు చెండ్కే(30)లను పోలీసులు అరెస్ట్ చేశారు..వీరంతా మహారాష్ట్రకు చెందినవారేనని, వివిధ వృత్తులు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సురంగిణి పరిచ్ఛ గృహిణిగా, బాలు కదమ్ పాల వ్యాపారిగా, మిగిలిన నిందితులు డ్రైవర్లుగా ఉన్నట్లు వెల్లడించారు..ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు అవినాష్ బాబు రాథోడ్, అభిజిత్ థాటే పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అవినాష్ బాబు రాథోడ్ మహారాష్ట్రలోని సౌత్ సోలాపూర్ పరిధిలోని దౌండి గ్రామానికి చెందినవాడిగా, అభిజిత్ థాటే బారామతి పరిధిలోని సోంగావ్‌కు చెందినవాడిగా పోలీసులు పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది..



పట్టుబడిన గంజాయితో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శంకర్ రెడ్డి..





సాయిబాబా నగర్ 292 డివిజన్‌లో అధికారుల పర్యటన..

- 292వ వార్డులో ప్రజా సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన..
- ‘ఆర్‌జీకే’లో యుజిడి, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలపైనే వినతులు..
- వీధిదీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్..
- నెహ్రూ చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌పై అధికారుల దృష్టికి..!
- రామ్‌లీలా మైదానానికి ఫెన్సింగ్ ఎప్పుడు..? వేస్తారని స్థానికుల ప్రశ్న..
- నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ భవన్‌ను ప్రజలకు వినియోగించాలని డిమాండ్..
- చెత్త డంపింగ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలన్న వారాల వినోద్ కుమార్..

# సాయిబాబా నగర్ 292 డిజన్‌లో..!

# ‘వన్ వార్డ్-ఎవ్రీ డే’..!

## సమస్యలు గుర్తించారు.. పరిష్కారం ఎప్పుడో..? ప్రశ్నిస్తున్న ప్రజలు..!

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** ప్రజా సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో, త్వరితగతిన పరిష్కార మార్గం చూపేందుకు.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ జి.సృజన ఐఏఎస్ ప్రారంభించిన కార్యక్రమం ‘వన్ వార్డ్--ఎవ్రీ డే’.. ఈ కార్యక్రమంలో భాగంగా 292వ వార్డు సాయిబాబా నగర్ డివిజన్‌లో శుక్రవారం అధికారులు విస్తృతంగా పర్యటించారు.. సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప (ఆర్‌జీకే) ప్రాంతాల్లో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తోపాటు సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.. ప్రజలు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం..



### పార్కులు.. మైదానం.. బస్తీ దవాఖానాపై దృష్టి..!

సూరారం కాలనీలోని నెహ్రూ చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, బస్తీ దవాఖానా, రామ్‌లీలా మైదానం తదితర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను కూడా, వినోద్ కుమార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రామ్‌లీలా మైదానానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని కోరారు.. అదేవిధంగా ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ భవన్ వంటి ప్రభుత్వ భవనాలను ఖాళీగా ఉంచకుండా ప్రజాప్రయోజనాలకు వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

### ఆర్‌జీకేలో సమస్యల వెల్లువ..

ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ ఆర్‌జీకేలోని 1--14, 90--106 బ్లాకుల్లో పెండింగ్‌లో ఉన్న “అండర్ గ్రౌండ్ డ్రైనేజీ” సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు, వీధిదీపాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. ఆయా సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అధికారులకు వివరించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరారు..

### ప్రజల ప్రశ్నలకు.. అధికారులే సమాధానం చెప్పాలి..

సూరారం కాలనీ పరిసరాల్లో చెత్తను ఇష్టారాజ్యంగా డంపింగ్ చేయడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తొలగింపు ఒక్కటే కాకుండా చెత్త డంపింగ్ పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.. మరోవైపు ‘వన్ వార్డ్--ఎవ్రీ డే’ కార్యక్రమం ద్వారా అధికారులు సందర్శించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించడం అభినందనీయమేనని బీఆర్‌ఎస్ నేత వారాల వినోద్ పేర్కొన్నారు. అయితే క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు ఎప్పటిలోగా పరిష్కారం చూపుతారు.? ఏ శాఖ ఏ సమస్యను పరిష్కరించనుంది..? పెండింగ్‌లో ఉన్న యుజిడి, పారిశుద్ధ్యం, వీధిదీపాల సమస్యల పరిష్కారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారాల వినోద్ అధికారులను కోరారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను తెలుసుకునే ఈ కార్యక్రమం కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా, సమస్యల పరిష్కారం, పనుల పురోగతికి ప్రాధాన్యత ఇవ్వాలని వినోద్ కుమార్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజ్‌కుమార్ ముదిరాజ్, తారా సింగ్ రాజు, గట్టు అశోక్, బద్రి జహీర్, మునీర్, కైసర్ పాషా, మిరాజ్, రూబిన్ రాణి కాలనీ ప్రతినిధులు తదితరులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్‌కు, సమస్యలు వివరిస్తున్న వారాల వినోద్ కుమార్..



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్..



# అన్నదానం పరబ్రహ్మ స్వరూపం: కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ తిరుపతిరెడ్డి

**మూడవ వార్డులో ఘనంగా అన్నదానం**



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి తదితరులు

**ఖమ్మం పెన్ పవర్ సెప్టెంబర్ 19:** భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అన్నదానం చేయడం అభినందనీయమని మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. తొలుత కమిటీ సభ్యుడు యాస లక్ష్మారెడ్డి కమిషనర్, ఏసీపీ, సీఐలకు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు జరిపించి శాలువాలతో సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండటం అలవర్చుకోవాలన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమష్టిగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 9 నవరాత్రులు ఎంత భక్తి శ్రద్ధతో జరుపుకుంటారో, అదేవిధంగా నిమజ్జనాన్ని కూడా అంతే భక్తిశ్రద్ధలతో జరపాలని సూచించారు. అంతేకాకుండా నిమజ్జన ఏర్పాట్లలో అధికారుల నిబంధనలను పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగేలా నిర్వాహకులు, భక్తులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానానికి భక్తులు స్థానిక వాసులు పెద్ద ఎత్తున హాజరై స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ముస్కరాజు, తిరుపతిరెడ్డి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు రెవెన్యూ నోటీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 పెన్ పవర్:** కేసీఆర్ ఫామ్‌హౌస్ కేంద్రంగా ఉన్న ఎర్రవల్లి భూముల వివాదంలో విచారణ ప్రారంభమయింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా రంగంలోకి దిగింది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో వివాదంలో ఉన్న సుమారు 385 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఎంతమేర కలిసి ఉన్నాయో 30 రోజుల్లోగా తేల్చాలని అసెంబ్లీ వేదికగా సీఎం ఆదేశించిందున , గురువారం సిద్దిపేట జిల్లా మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేకంగా సమావేశమై సంబంధిత రెవెన్యూ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారుఈ క్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని సర్వే నంబర్లు, పాత పహాణీలు, భూముల రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ప్రభుత్వ సీలింగ్ లేదా అసైన్డ్ భూముల రికార్డులను అధికారులు సమగ్రంగా బేరీజు వేశారు. వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రెవెన్యూ బృందాలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నాయి. రికార్డుల ప్రాథమిక పరిశీలన పూర్తయిన వెంటనే, సర్వే నిర్వహణకు ముందు చట్టబద్ధంగా కేసీఆర్‌తో పాటు సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. భూ సర్వే చట్టం ప్రకారం నోటీసులు అందజేసి, వారి సమక్షంలోనే సర్వేయర్లతో కలిసి సరిహద్దులను కొలవాలని నిర్ణయించారు. నోటీసుల వ్యవహారంపై లీగల్ అంశాలను పరిశీలిస్తున్న యంత్రాంగం, ఒకటి రెండు రోజుల్లోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ప్రతినిధులకు లేదా కేసీఆర్‌కు నేరుగా నోటీసులు అందజేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ భూముల చిట్టాను బయటపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నెల రోజుల గడువు విధించి నేరుగా క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించడంతో ఈ వ్యవహారం రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ సర్వేలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే ప్రభుత్వం ఎలాంటి చర్యలకు దిగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్ లైన్ క్లాసులు ఐటీ, విద్యా సంస్థలకు పోలీసుల సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 పెన్ పవర్:** :హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల అంచనాలు, గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక ట్రాఫిక్ అడ్వైజరీ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ వరకు వాతావరణ పరిస్థితులు, నిమజ్జన ఊరేగింపుల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులకు వీలైనంత వరకు మధ్యాహ్నం 2 గంటల తర్వాత దశలవారీగా ఎర్లీ లాగౌట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని కోరారు. భారీ వర్షాలు, వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో రోడ్లపై ప్రయాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడిని కంట్రోల్ చేసేందుకు ఈ సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలు కూడా పరిస్థితులకు అనుగుణంగా ఆన్‌లైన్, వర్చువల్ తరగతులు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. విద్యార్థులు, చిన్నారులు ప్రతికూల వాతావరణంలో ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడటంతో పాటు అత్యవసర సేవలకు రహదారులపై సాఫీగా రాకపోకలు సాగేందుకు సహకరించాలని సైబరాబాద్ పోలీసులు కోరారు. వాతావరణ పరిస్థితులు, గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిగణనలోకి తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జారీ చేసిన అడ్వైజరీలో పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థుల ప్రయాణ అవసరాలను తగ్గించడం ద్వారా రోడ్లపై రద్దీని కంట్రోల్ చేయవచ్చని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత, సాఫీగా ట్రాఫిక్ నిర్వహణ కోసం సంస్థలు, విద్యా సంస్థలు పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసుకున్న దానం

**హైదరాబాద్ పెన్ పవర్:** కొందరికి కాలం పరీక్షలు పెడుతుంటుంది. అదే సమయంలో వాటి నుంచి బయటపడేందుకు అవసరమైన అవకాశాల్ని ఇస్తుంటుంది. వాటిని గుర్తించి.. సద్వినియోగం చేసుకోవటం అన్నది సదరు వ్యక్తికి ఉండే విచక్షణ మీద ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లో ఉండేవి ఆత్మహత్యలే అన్న మాటకు తగ్గట్లే.. ఎందరో నేతలు చిన్న చిన్న తప్పులకు భారీ మూల్యాన్ని చెల్లించుకోవటం కనిపిస్తుంది. కొందరైతే రాజకీయాల నుంచి తప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.



అలాంటి వారితో పోలిస్తే దానం నాగేందర్ ఎంతో అదృష్టవంతుడనే చెప్పాలి. ఆయన రాజకీయ జీవితాన్ని చూస్తే.. తప్పుల మీద తప్పులు చేసినప్పటికి.. ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆసిఫ్ నగర్ నియోజకవర్గం (నియోజకవర్గాల పునర్వ్యభజనకు ముందు) నుంచి నాలుగుసార్లు..ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు విజయం సాధించారు. సమయం.. సందర్భానికి తగ్గట్లు నిర్ణయాలు తీసుకొని రాజకీయాల్లో లబ్ధి పొందే నేతల్ని చూస్తాం. కానీ.. దానం నాగేందర్ అందుకు భిన్నం. పార్టీ మారే విషయంలో ఆయన తీసుకునే నిర్ణయం ప్రతిసారి ఆయనకు మరో పరీక్ష పెట్టేలా మారుతుంది. 1994, 1999 రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ఆ రెండు సందర్భాల్లోనూ టీడీపీనే అధికారంలో ఉంది. 2004లో ఆయన టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఆయన ఏ పార్టీ తరపున పోటీ చేసి గెలుస్తారో.. ఆయన్ను విజయం వరిస్తుంది కానీ ఆయన ప్రాతినిధ్యం వహించే పార్టీ ఓడుతుందన్న పేరు ఆయనకు అప్పట్లో ఉండేది. ఈ ప్రచారానికి తగ్గట్లే.. 1994, 1999, 2004లోనూ అలానే జరిగింది. 2004లో టీడీపీలోకి చేరిన ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు కానీ తెలుగుదేశం పార్టీ ఓడింది. దీంతో దానం ఎంతగానో అభిమానించే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావటంతో.. వెంటనే టీడీపీకి రాజీనామా చేసి.. కాంగ్రెస్ లో చేరిపోయారు. ఆయన రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యం కావటం.. అందులో అనూహ్య రీతిలో ఆయన ఓడిపోయారు. ఆయన ఓడినా.. ఆయన ప్రాతినిధ్యం వహించిన పార్టీ మాత్రం అధికారంలో ఉండటంతో.. దానం మీద ఏ సెంటిమెంట్ ను చెబుతారో అదే నిజమైన పరిస్థితి. ఈ సెంటిమెంట్ కు 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించటమే కాదు.. దానం ప్రాతినిధ్యం వహించిన పార్టీ కూడా అధికారంలోకి వచ్చింది. ఆయనకు డబుల్ ధమాకా అన్నట్లు మంత్రి పదవి కూడా వరించింది. అప్పటివరకు ఆయన మీద ఉన్న ముద్ర చెరిగిపోయింది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వేళ..కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఆయన బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి చేతిలో ఓడారు. ఆ తర్వాత అప్పటి టీఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ లో చేరారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. అనంతరం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. ఇక్కడే ట్విస్టు చోటు చేసుకుంది. దానం గెలిచారు కానీ ఆయన ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ ఓడింది. మొదట్నించి ఆయన ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రావటం.. తనకు బాగా తెలిసిన రేవంత్ సీఎం కావటంతో ఆయన చూపు అధికార పార్టీ మీద పడింది. ఇదేమీ తప్పు కాదు. ఇంతవరకు ఆయన వేసిన అడుగులు ఒక ఎత్తు అయితే.. ఇక్కడి నుంచి ఆయన నడక మారింది.

ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం కాంగ్రెస్ కండువా కప్పుకోవటం వరకు ఒకే కానీ.. 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. నిబంధనలను పూర్తిగా విస్మరించి దానం చేసిన అతి పెద్ద తప్పు ఇదే. ఈ తీరును ఏ న్యాయస్థానం అంగీకరించదన్న విషయాన్ని ఆయన పట్టించుకోలేదు. రెండింటికి చెడ్డ రేవడి మాదిరి.. ఓవైపు అంత రిస్క్ తీసుకొని ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి ఆయన విజయం సాధించలేదు. దీంతో.. ఎమ్మెల్యే పదవిని అలానే ఉంచేసుకున్నారు. ఈ సందర్భంలో ఆయన సన్నిహితులు పలువురు ఆయన్ను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయటం మంచిదన్న సూచన చేశారు. చూస్తూ.. చూస్తే ఎప్పుడో కోర్టు నుంచి వచ్చే తీర్పు చూసుకొని.. తీరిగ్గా స్పందించాలన్న ఆయన నిర్ణయం తాజా ఇబ్బందికి కారణంగా చెప్పాలి. ఇక్కడే మరో విషయాన్ని ప్రస్తావించాలి. సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేసి ఓడిన దానం.. అనర్హత వేటు అంశంపై బీఆర్ఎస్ నేతలు చాలా సీరియస్ గా ఉన్నారు. ఇలాంటి వేళ.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ సమయంలోనే దానం సన్నిహితులు పలువురు.. ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. నేరుగా ఎన్నికల గోదాలోకి దిగితే బాగుంటుందన్న మాటను పలువురు చెప్పినా.. దానం మాత్రం చెవికెక్కించుకోలేదని చెబుతారు. కోర్టులో తీర్పు తనకు అనుకూలంగా వస్తుందన్న అతినమ్మకం ఇప్పుడు కోర్టులో ఇబ్బందికర పరిస్థితి వచ్చేలా చేసుకున్నారు.

నిజానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమయంలోనే ఆయన కూడా ఎన్నికల బరిలోకి దిగి ఉంటే.. ఆయన విజయం నల్లేరు మీద నడకలా మారుతుందన్న మాట పలువురి నోట వినిపిస్తుంటుంది. దీనికి కారణం.. బీఆర్ఎస్ కు బలమైన అభ్యర్థి లేకపోవటమే. మరోవైపు బీజేపీ అభ్యర్థి బరిలోకి దిగినా గాలి తనకు

అనుకూలంగా ఉంటుందని పలువురు సన్నిహితులు చెప్పిన మాటల్ని దానం లెక్క చేయలేదు. కోర్టు ఆదేశం ఇప్పటిమాదిరి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందన్న అతి విశ్వాసం ఇప్పుడు అనర్హత వేటు వరకు వెళ్లింది. ఒకవేళ అప్పుడే తన పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పటి పరిస్థితి ఆయనకు ఎదురయ్యేది కాదనే చెప్పాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళలోనే.. దానం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. ఉప ఎన్నికల్లో విజయం సాధించి ఉంటే.. ఇప్పుడు ఎదురైన పరిస్థితి ఉండేది కాదన్న మాట రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. బంగారం లాంటి అవకాశం వచ్చినా.. దాన్ని గుర్తించి సకాలంలో స్పందించని దుస్థితి దానం సొంతం. కోర్టు నుంచి ప్రతికూల తీర్పు మాత్రమే కాదు.. ఉప ఎన్నికను ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఇదంతా చూసినప్పుడు సరైన సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉండి ఉంటే.. దానం పరిస్థితి మరోలా ఉండేదన్న మాట వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.

# పాకిస్తాన్ లో పెట్రోల్ 384.34, డీజిల్ ధర 415.83

**ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19, పెన్ పవర్:**
పశ్చిమాసియాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధనాన్ని ఆదా చేసేందుకు పాకిస్థాన్ పొదుపు చర్యలను ప్రకటించింది. ఈ ఏడాది పాక్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇది రెండోసారి. పాకిస్థాన్ మంత్రివర్గం ఆమోదించిన ఈ నిబంధనలు మూడు నెలల పాటు అమలులో ఉంటాయి. ఈ వారంలోనే పాకిస్థాన్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్‌పై పీకేఆర్ 4.10, హై-స్పీడ్ డీజిల్‌పై పీకేఆర్ 6.41 చొప్పున ధరలను పెంచింది. దీంతో పెట్రోల్ ధర పీకేఆర్ 384.34కు, డీజిల్ ధర పీకేఆర్ 415.83కు చేరాయి. హార్ముజ్, బాబ్-ఎల్-మండేబ్ జలసంధుల వద్ద భద్రతా పరిస్థితులు క్షీణించడం వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలగొచ్చని అధికారికంగా హెచ్చరిస్తూనే ఈ ధరల పెంపును ప్రకటించారు. అదే సమయంలో రియాద్ ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌పై దాడితో సహా సౌదీ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ వాహనాలకు ఇచ్చే ఇంధన కోటాను తగ్గించాలని పాకిస్థాన్ ఆదేశించింది. కొత్త వాహనాల కొనుగోలు, అధికారుల విదేశీ పర్యటనలు, అధికారిక విందులపై (విదేశీ ప్రతినిధులు, సందర్శకులకు ఇచ్చే విందులు మినహా) నిషేధం విధించింది. దీంతో పాటు, ఐటీ సేకరణ మినహా ఇతర మన్నికైన వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. సమావేశాలను టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. మార్కెట్లను రాత్రి 9 గంటలకు, కళ్యాణ మండపాలను 10 గంటలకు, రెస్టారెంట్లను 11 గంటలకు మూసివేయాల్సి ఉంటుంది. అయితే ఔషధ దుకాణాలు, మెడికల్ ల్యాబ్‌లకు ఈ ఆంక్షల నుండి మినహాయింపు



ఇచ్చారు. ఏప్రిల్‌లో విధించిన పొదుపు చర్యలను, ఇరుపక్షాల మధ్య శాంతి చర్చలు ప్రారంభం కావడంతో జూన్‌లో ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఈ ఆంక్షలు ఇస్లామాబాద్‌కే పరిమితమైనప్పటికీ, ప్రావిన్సులు (రాష్ట్రాలు), ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా ఇవే విధానాలను అమలు చేయాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో విపరీతంగా పెరుగుతున్న ధరలు, ప్రభుత్వంపై భారాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని ఎలా దెబ్బతీస్తున్నాయో పాక్ ఇంధన శాఖ మంత్రి అవాయిస్ లెఘారీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్‌లు మంగళవారం

నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. మరోవైపు, పెంచిన ధరలను తగ్గించకపోతే వచ్చే వారం దేశవ్యాప్త నిరసనలు చేపడతామని 'జమాత్-ఇ-ఇస్లామీ' (JI) పార్టీ హెచ్చరించడంతో ప్రజాందోళనలు చెలరేగుతాయనే ఒత్తిడిలో ప్రభుత్వం ఉంది.

# సూటిగా సుత్తి లేకుండా కేసీఆర్ టార్గెట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 పెన్ పవర్:**
తెలంగాణ శాసనసభ వేదికగా నిషేధిత భూముల జాబితా, ధరణి పోర్టల్ నిర్వహణపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొన్నివారాలుగా 22ఏ జాబితాలో ప్రైవేట్ భూములు చిక్కుకున్నాయంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు చేసిన ఆరోపణలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అధికారిక రికార్డులతో సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి చెందిన భూకమతాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని సర్వే నంబర్ల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా ప్రతిపక్షం లేవనెత్తిన విమర్శనాత్మక అస్త్రాన్ని ప్రభుత్వం వ్యూహాత్మకంగా తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సభలో సమర్పించిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండల పరిధిలో కేసీఆర్ కుటుంబ సభ్యులు , బంధువుల పేరిట అధికారికంగా సుమారు 440 ఎకరాల భూకమతాలు రికార్డుల్లో ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ దంపతులు , వారి కుమారుడి పేరిట 123 ఎకరాలు, హరీశ్ రావు కుటుంబం పేరిట 29.5 ఎకరాలు, మరియు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు కుటుంబం పేరిట 79 ఎకరాల భూములు ఉన్నట్లు వెల్లడించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కాంపౌండ్ పరిధిలో , దాని చుట్టుపక్కల విస్తరించి ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కేటాయింపులపై 30 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిద్దిపేట కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ, నివేదిక ఆధారంగా ఆక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులకు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ దాడి వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా రాజకీయ, చట్టపరమైన ప్రణాళికతో ముందడుగు వేసినట్లు కనిపిస్తోంది. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చాక భూ క్రమబద్ధీకరణ విధానాలు, రికార్డుల సవరణల పేరిట గత ప్రభుత్వ పెద్దలు లబ్ధి పొందారనే ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో, రాష్ట్రంలో 1 కోటి ఎకరాలు 22ఏ నిషేధిత జాబితాలో ఉందన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలను సీఎం ఖండించారు. అడవులు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు కలిపి మొత్తం 1.01 కోట్ల ఎకరాలు శాశ్వత నిషేధిత కేటగిరీలో ఉంటాయని, పౌరుల మధ్య వివాదంలో ఉన్న ప్రైవేట్ భూమి కేవలం 3.05 లక్షల ఎకరాలు మాత్రమేనని సీఎం స్పష్టత ఇచ్చారు. ఈ విమర్శలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా స్పందిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములన్నీ దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసినవేనని, వ్యవసాయ అవసరాల కోసమే వాటిని ఉపయోగిస్తున్నామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తమపై వస్తున్న ఆరోపణలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనా లోపాలను, 22ఏ డిజిటలైజేషన్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ అని బీఆర్ఎస్ ప్రతిదాడికి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ జరిగిందని నిరూపిస్తే ద

ఎలాంటి చర్యలకైనా సిద్ధమేనని ప్రతిపక్ష నేతలు సవాల్ విసురుతున్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల తనిఖీకి విచారణ బృందాన్ని ప్రకటించడం, సేకరించిన ప్రభుత్వ భూములను దళిత రైతులకు కేటాయిస్తామని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీకి సామాజికంగా కలిసివచ్చే అంశం. అసైన్డ్ భూముల రక్షణ మరియు దళిత హక్కుల అంశాన్ని ఎత్తుకోవడం ద్వారా బీఆర్ఎస్‌కు డిఫెన్సివ్ వాతావరణాన్ని సృష్టించవచ్చని అధికార పక్షం ఆశిస్తోంది. అంతిమంగా చూస్తే, 22ఏ వివాదం కాస్తా తెలంగాణలో వ్యక్తిగత ఆస్తులు - భూముల విచారణ రణరంగానికి దారితీసింది. 30 రోజుల్లో సిద్దిపేట రెవెన్యూ అధికారులు ఇచ్చే విచారణ నివేదిక రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిప్పుతుందో, మరియు ఈ విచారణ ఎంతవరకు చట్టబద్ధంగా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# కరువు ప్రాంతాల్లో జగన్ టూర్



**విజయవాడ, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో అంశాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు మెగా డీఎస్సీ అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టిన పార్టీ.. ప్రస్తుతం రైతుల సమస్యలు, వర్షాభావ పరిస్థితులను కూడా ఉద్యమ కార్యాచరణలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని వర్షపాతం, సాగు పరిస్థితులు, నీటి కొరత, రైతుల ఇబ్బందులపై జిల్లా వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నట్లు వైఎస్సార్సీపీ తెలిపింది. పార్టీ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని జగన్ పేర్కొన్నారు. మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, వాటిలో 332 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు.సాగు విస్తీర్ణం తగ్గడంపైనా సమావేశంలో చర్చ జరిగింది. సాధారణంగా ఖరీఫ్‌లో 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా, ఈసారి 56.4 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు వేసినట్లు జగన్ పేర్కొన్నారు. దాదాపు 20 లక్షల ఎకరాలు సాగుకు దూరంగా ఉన్నాయని చెప్పారు. పంటలు వేసిన రైతులు కూడా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టపోయారని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు వైఎస్సార్సీపీ వర్గాలు వెల్లడించినవే.వర్షాభావానికి సంబంధించి ప్రభుత్వం తగిన సమయంలో చర్యలు తీసుకోలేదని జగన్ ఆరోపించారు. ఫిబ్రవరిలోనే ఎల్‌నినో ప్రభావంపై హెచ్చరికలు వచ్చినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలోనే "ఎల్లో నినో" అంటూ కూటమి ప్రభుత్వంపై రాజకీయ విమర్శ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనే ప్రణాళికలు ప్రారంభించిందని మరో నివేదిక పేర్కొంటోంది.రైతులకు పంట నష్టం, సాగు చేయలేని భూములకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి అంశాలపై జగన్ పలు డిమాండ్లు చేశారు. కరువు ప్రభావిత మండలాలను ప్రకటించడం, రైతు రుణాల పునర్వ్యవస్థీకరణ, పంటల బీమాను పునరుద్ధరించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వైఎస్సార్సీపీ నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని జిల్లా వారీగా డిమాండ్లను ప్రభుత్వానికి అందించాలని సూచించారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తరించే అంశంపైనా సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో రైతులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జగన్ సూచించారు. రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని

ఆరోపించారు.సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుతాను కూడా పరిస్థితిని బట్టి కరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో రైతుల సమస్యలు వైఎస్సార్సీపీ రాజకీయ కార్యక్రమాల్లో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.

# సర్కార్ కు తలనొప్పిగా మారిన వివేకా కేసు



**కడప, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చాలాకాలంగా చర్చనీయాంశంగా కొనసాగుతోంది. కేసు దర్యాప్తు, న్యాయపరమైన పరిణామాలు, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న విభేదాలు రాజకీయ చర్చలకు కూడా కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వివేకా కుమార్తె వైఎస్ సునీత చేస్తున్న ప్రయత్నాలు మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తన తండ్రి హత్య కేసులో పూర్తిస్థాయి న్యాయం జరగలేదని సునీత చెబుతున్నారు. 2026 మార్చిలో ఆమె సీబీఐ దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దర్యాప్తు అన్ని కోణాల్లో జరగలేదని, కేసులో మరింత సమగ్ర విచారణ అవసరమని ఆమె పేర్కొన్నారు. తన తండ్రి హత్యకు సంబంధించిన వాస్తవాలు పూర్తిగా బయటకు రావాలంటే మరికొందరిని కూడా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కేసులో సునీత గతంలో కూడా న్యాయపోరాటం కొనసాగించారు. నిందితులకు లభించిన బెయిల్‌ను సవాల్ చేయడంతో పాటు, మరింత దర్యాప్తు చేయాలని కోరుతూ ఆమె సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అయితే 2026 మార్చిలో సుప్రీంకోర్టు ఆమె దాఖలు చేసిన సంబంధిత పిటిషన్లను కొట్టివేసింది. దీంతో కేసు తదుపరి న్యాయ ప్రక్రియపై దృష్టి నెలకొంది.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సునీత ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేసు దర్యాప్తును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సునీత చర్యలు రాజకీయంగా కొందరికి ఉపయోగపడుతున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇవి అవినాష్ రెడ్డి చేసిన ఆరోపణలేనని, వాటిని తుది వాస్తవాలుగా పరిగణించలేమని గుర్తించాలి.ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని ఎలా ఎదుర్కొంటుందన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది. వివేకా కుమార్తె న్యాయం కోసం చేస్తున్న న్యాయపోరాటాన్ని రాజకీయ అంశంగా మార్చకుండా, కేసు కోర్టు పరిధిలోనే కొనసాగేందుకు ప్రాధాన్యం ఇవ్వాలా అనే ప్రశ్న కూడా ముందుకు వస్తోంది. అదే సమయంలో సునీతకు సంబంధించిన రాజకీయ సంబంధాలు, ఆమె చేసిన వ్యాఖ్యలను వివిధ పార్టీలు తమకు అనుకూలంగా విశ్లేషించుకోవడం కూడా జరుగుతోంది.ఈ కేసు ఇప్పటికే అనేక దర్యాప్తు దశలను దాటింది. 2026లో కూడా దీనిపై రాజకీయ, న్యాయపరమైన చర్చ కొనసాగుతోంది. అంతేకాకుండా ఆగస్టు 2026లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వివేకానందరెడ్డి హత్య కేసుతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ దర్యాప్తులో కడప, హైదరాబాద్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల సోదాలు నిర్వహించినట్లు వార్తలు వచ్చాయి. అందువల్ల ఈ వ్యవహారంలో రాజకీయ వ్యాఖ్యలకు మించి కోర్టు ప్రక్రియ, దర్యాప్తు సంస్థల చర్యలు, అధికారిక రికార్డులు కీలకంగా మారనున్నాయి. వివేకా కుటుంబానికి న్యాయం జరిగిందనే భావన కలగాలంటే కేసులోని అంశాలు న్యాయపరమైన ప్రక్రియ ద్వారా స్పష్టతకు రావాల్సి ఉంటుంది.

# మండుతున్న కూరగాయల ధరలు



**విజయవాడ, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** సామాన్యులపై నిత్యావసర సరుకుల భారం పడుతోంది. ఇప్పటికే షుగర్ ధరలు పెరగ్గా.. ఇప్పుడు కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఉల్లిపాయల ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి. కొద్ది రోజుల క్రితం కిలో ఉల్లి రూ.20కే లభించగా.. ఇప్పుడు ఏకంగా రూ.60కి చేరుకుంది. కొద్ది రోజుల వ్యవధిలోనే రూ.40 పెరగడం సామాన్యులకు భారమనే చెప్పవచ్చు. ఎల్‌నీవో ప్రభావంతో పంట ఉత్పత్తి లేకపోవడం, తెగుళ్లు, ఇతర కారణాల వల్ల డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని, రానున్న రోజుల్లో పెరిగే అవకాశముందని అంచనాలు వేస్తున్నారు. కిలో ఉల్లి రూ.100కి చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. గతంలో పలుమార్లు ఉల్లి సెంచరీ కొట్టింది. ఇప్పుడు కూడా అదే తరహాలో పరిస్థితులు రానున్నాయని అంటున్నారు. దీంతో సామాన్యులు ఉల్లిని చూస్తే బెంబేలెత్తిపోతున్నారు.హైదరాబాద్‌లోని రైతు బజార్లలో ఉల్లిపాయల ధరలు పెరిగాయి. నగరంలోని రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.54 పలుకుతోంది. ఇక కిలో టమాట రూ.17. వంగ రూ.28, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.40, క్యాలీఫ్లవర్ రూ.21, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.50, దొండకాయ రూ.35, ఆలు రూ.17, సొరకాయ రూ.9, పొట్లకాయ రూ.15, బీన్స్ రూ.60, గోరుచిక్కుడు రూ.28, చిక్కుడుకాయ రూ.40, దోసకాయ రూ.28, బీరకాయ రూ.32, కాకరకాయ రూ.32, చామగడ్డ రూ.28, కీరదోస రూ.40, క్యాప్సికం రూ.41, బీట్ రూట్ రూ.35, కందగడ్డ రూ.35, చిలగడదుంప రూ.35, మామిడి రూ.45, మునగ రూ.45 పలుకుతోంది.విజయవాడలో కిలో ఉల్లి రూ. 55కు లభిస్తున్నాయి. ఇక వంకాయలు రూ.22, టమాటా రూ.26, బెండకాయ రూ.18, పచ్చిమిర్చి రూ.30, కాకర రూ.32, బీర రూ.30, క్యాలీఫ్లవర్ రూ.35, క్యాబేజీ రూ.24, క్యారెట్ రూ.48, దొండకాయ రూ.24, బంగాళదుంప రూ.24, గోరుచిక్కుళ్లు రూ.28, దోస రూ.22, పొట్లకాయ రూ.13, చామదుంప రూ.34 పలుకుతున్నాయి.అయితే రైతు బజార్లలో ధరలు ఇలా ఉండగా.. రిటైల్ మారట?ట్లలో కిలో ఉల్లి రూ.70కి విక్రయిస్తున్నారు. పంట దిగుబడి తగ్గడం, మార్కెట్లో సరఫరా లేకపోవడంతో ఉల్లి ధరలు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. జులైలో రోడ్ల పక్కన ట్రాలీ ఆటోల్లో రూ.100కు 4 కిలోల ఉల్లి ఇవ్వగా.. ఇప్పుడు ట్రాలీ వాహనాల్లో కూడా రూ.200కి 3 కిలోల చొప్పున అందిస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం సామాన్యులకు ఉల్లి ధరల నుంచి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా రైతు బజార్లలో రూ.35కే కిలో చొప్పును అందిస్తోంది. అటు కేంద్రం కూడా రంగంలోకి దిగింది. ధరల స్థిరీకరణ నిధి ద్వారా 1 లక్షా 21 వేల టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని మలక్ పేట్ మార్కట్లో క్వింటా ఉల్లి రూ.5500 పలుకుతోంది. అటు దేశవ్యాప్తంగా కూడా ధరలు పెరిగాయి

## ఆర్థిక రాజధానిగా విశాఖ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** విశాఖపట్నం భవిష్యత్‌లో మరింత వేగంగా విస్తరించే అవకాశాలున్న నగరంగా మారుతోంది. ఐటీ రంగం, డేటా సెంటర్లు (, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ నగరానికి వచ్చే ప్రజల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు నగరానికి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. దీంతో రాబోయే సంవత్సరాల్లో విశాఖ జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలతో పాటు నగర మౌలిక సదుపాయాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రవాణా, విద్యుత్, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటి లభ్యత వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి వనరులతో భవిష్యత్ అవసరాలను తీర్చడం కష్టమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ విషయంలో సింగపూర్ ) అనుసరిస్తున్న నీటి నిర్వహణ విధానాలను ఉదాహరణగా తీసుకోవచ్చనే అభిప్రాయం ఉంది. సహజ నీటి వనరులు పరిమితంగా ఉన్న సింగపూర్.. వర్షపు నీటిని సేకరించడం, ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం, సముద్రపు నీటిని డీశాలినేషన్ చేయడం వంటి పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తోంది. ముఖ్యంగా నీటి పునర్వినియోగం సముద్రపు నీటిని తాగునీటిగా మార్చే సాంకేతికత ద్వారా అక్కడ నీటి అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సమకూర్చుకుంటున్నారు. ఈ విధానం విశాఖకు కూడా ఉపయోగపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.విశాఖ చుట్టుపక్కల ఉన్న రిజర్వాయర్లు కూడా నగర నీటి అవసరాలకు ముఖ్యమైన వనరులే. వాటిలో పూడిక తొలగించడం, సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక నిర్వహణ పద్ధతులు అమలు చేయడం ద్వారా నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడంతో పాటు కొత్త నీటి వనరులపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందిపోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరిజలాలను విశాఖకు తీసుకురావడం కూడా భవిష్యత్ నీటి అవసరాలకు ఉపయోగపడే అంశంగా భావిస్తున్నారు. ఈ నీటిని నిల్వ చేసేందుకు నగరం చుట్టూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అదే సమయంలో సముద్రం అందుబాటులో ఉన్నందున పెద్ద స్థాయిలో డీశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చు.తాగునీరు, పరిశ్రమలు, భవిష్యత్ జనాభా అవసరాలను ఒకే ప్రణాళికలోకి తీసుకువచ్చి సమగ్ర వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే నీటి సరఫరాను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణ, రీసైక్లింగ్, రిజర్వాయర్ల ఆధునీకరణ, గోదావరి జలాల వినియోగం, డీశాలినేషన్ వంటి మార్గాలను కలిపి ముందుకు తీసుకెళ్లగలిగితే విశాఖ భవిష్యత్ నీటి అవసరాలకు ముందుగానే సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

## దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

**ఒంగోలు, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా మరో భారీ ప్రాజెక్టు రాష్ట్రానికి రాబోతోంది. తిరుపతి జిల్లా పరిధిలోని దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ దిగ్గజ సంస్థ మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సిద్ధమైంది. రాబోయే 5 నుంచి 7 ఏళ్ల కాలపరిమితిలో దాదాపు 15,000 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దుగరాజపట్నం పోర్టు కల ఎట్టకేలకు భారీ నౌకా నిర్మాణ కేంద్రంగా సాకారం కానుండటం రాష్ట్ర పారిశ్రామిక రంగానికి పెద్ద ముందడుగుగా మారింది.ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 45,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెరైన్ టెక్నాలజీ, వెల్డింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. అంతేకాకుండా షిప్‌యార్డ్ అనుబంధంగా వందలాది ఎంఎస్ఎంఈ యూనిట్లు, అనుబంధ విడిభాగాల పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో కొలువుదీరనుండటంతో రాయలసీమ ముఖద్వారమైన తిరుపతి, నెల్లూరు జిల్లాల రూపురేఖలు మారనున్నాయి.మజగావ్ డాక్‌ను రాష్ట్రానికి ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. రక్షణ నౌకలు, జలాంతర్గాముల నిర్మాణంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన మజగావ్ డాక్.. పెద్ద ఎత్తున కమర్షియల్ షిప్‌బిల్డింగ్ రంగంలోకి అడుగుపెట్టేందుకు దుగరాజపట్నం భౌగోళిక పరిస్థితులు, తీరప్రాంతం అత్యంత అనుకూలమైనవని గుర్తించింది. ఏపీ మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ జరిపిన సంప్రదింపులు కొలిక్కి రావడంతో, ఈ నెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రూ.15,000 కోట్ల పెట్టుబడి అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసేందుకు రంగం సిద్ధమైంది.దేశంలోనే అతిపెద్ద రెండో తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టు వెన్నెముకగా నిలవనుంది. కేంద్ర ప్రభుత్వ మారిటైమ్ అమృత్ కాల్ విజన్ -- 2047 లక్ష్యాలకు అనుగుణంగా భారీ వాణిజ్య నౌకలను దేశీయంగానే నిర్మించే బృహత్తర ప్రణాళికలో దుగరాజపట్నం షిప్‌యార్డ్ అత్యంత కీలక పాత్ర పోషించనుంది.

## క్యూవీఎస్ఈ ఫేక్ యాప్లో పెట్టుబడుల పేరుతో రూ.13.25 లక్షల మోసం

- కేసు నమోదు
- అధిక లాభాల ఆశ చూపే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఇన్స్పెక్టర్ కమలాకర్

**జడ్చర్ల: పెన్ పవర్:** జడ్చర్ల పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు "క్యూవీఎస్ఈ" అనే యాప్లో పెట్టుబడులు పెడితే డాలర్ల రూపంలో అధిక లాభాలు వస్తాయని నమ్మి మొత్తం సుమారు రూ.13.25 లక్షలు పెట్టుబడిగా పెట్టి మోసపోయిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఒక వ్యక్తి క్యూవీఎస్ఈ యాప్లో తాను పెట్టుబడి పెట్టి లాభాలు పొందుతున్నట్లు చూపిస్తూ పలువురిని నమ్మించినట్లు తెలిపారు. అతను పంపిన లింక్ ద్వారా బాధితులు యాప్ను ఇన్స్టాల్ చేసుకుని మొదట కొంత మొత్తాన్ని ఫోన్పే ద్వారా చెల్లించారు. అనంతరం యాప్లో తమ పెట్టుబడి డాలర్ల రూపంలో పెరుగుతున్నట్లు కనిపించడంతో దానిని నిజమైన లాభంగా భావించి మరింత డబ్బును పెట్టుబడిగా పెట్టారు.ఈ క్రమంలో సొంత డబ్బులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల నుంచి సేకరించిన మొత్తాలను ఫోన్పే, నగదు రూపంలో చెల్లించి మొత్తం రూ.13,25,000/- వరకు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే యాప్లో డబ్బు పెరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, ఆ మొత్తాన్ని విత్డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో అనుమానం వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తిని సంప్రదించగా మరికొంత సమయం వేచి ఉండాలని చెప్పినట్లు తెలిపారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు 18-09-2026న జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. తక్కువ సమయంలో అధిక లాభాలు, డాలర్ల రూపంలో భారీ రాబడులు వస్తాయని చెప్పే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్లు, ఆన్లైన్ స్కీమ్లను నమ్మవద్దని సూచించారు. యాప్లో పెట్టుబడి మొత్తం లేదా లాభం పెరుగుతున్నట్లు కనిపించడం మాత్రమే అది నిజమైన పెట్టుబడి అని నిర్ధారించడానికి ఆధారం కాదని తెలిపారు.

పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ, యాప్ చట్టబద్ధత, విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని, తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్లను ఇన్స్టాల్ చేయవద్దని సూచించారు. , బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్వర్డ్లు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# మీగణేషుడిది హిందీ.. వాళ్లది తమిళం.. మద్రాస్ హైకోర్టు చురక



వినాయక నిమజ్జనం తేదీపై వీహెచ్ పీకి స్థానిక పోలీసులు నిర్ణయించిన తేదీకి మధ్య పంచాయితీ తమిళనాడులో చోటుచేసుకుంది ఈ నేపథ్యంలో వీహెచ్ పీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా హైకోర్టు వేసిన చురకను అభినందించాల్సిందే. అధికృతను ప్రదర్శించటం కోసం అనవసర అంశాల కోసం కోర్టును ఆశ్రయించటంలో అర్థం లేదు. ఇదే విషయాన్ని హైకోర్టు తనదైన రీతిలో రియాక్టు అయిన తీరు ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. ఇంతకూ అసలేం జరిగిందంటే..తమిళనాడులోని నీలగిరి జిల్లాలో వినాయక నిమజ్జనం కోసం వీహెచ్ పీకి 19వ తేదీని.. హిందూ మున్నానికి 20వ తేదీని స్థానిక పోలీసులు అవకాశం కల్పించారు. అయితే.. తమకు 24 విగ్రహాలు ఉంటే.. హిందూ మున్నాని సంస్థకు ఏడు వినాయక విగ్రహాలే ఉన్నాయని.. అందుకు తమకు ఇరవయ్యో తేదీని కేటాయించాలని కోరుతూ వీహెచ్ పీ కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన మద్రాస్ హైకోర్టు.. ఒకే సైద్ధాంతిక నేపథ్యం కలిగిన రెండు సంస్థలు తేదీల విషయంలో ఎందుకు సమన్వయం చేసుకోలేకపోతున్నాయని సూటిగా ప్రశ్నించింది.ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం వారి వినాయకులు మాట్లాడే భాష మాత్రమేనంటూ ధర్మాసనం చురక వేసింది. "మీ గణేషుడు హిందీ మాట్లాడతాడు.. వారి వినాయకుడు తమిళం మాట్లాడతారు. అదే తేడా. అనవసర రాజకీయాలతో పోలీసులపై ఒత్తిడి పెంచకండి. ఇదంతా ఒకరిపై ఒకరు పైచేయి సాధించాలనే పోటీ మాత్రమే"అంటూ మద్రాస్ హైకోర్టు ధర్మాసనం అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యవహారంపై చివరి నిమిషంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చేసిన జస్టిస్ లక్ష్మీనారాయణ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్య అందరిని ఆకర్షిస్తోంది. నిమజ్జనంలోని తేదీ పంచాయితీకి హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం ఉందా? ఆ మాత్రం సర్దుబాటు చేసుకోలేవా? అన్న వ్యాఖ్యలు పలువురి నోటి నుంచి వినిపిస్తున్నాయి.

## అంతర్గత పోరు తగ్గితే.. రెడ్డమ్మదే రాజకీయం.. !



కడప రెడ్డమ్మగా టీడీపీ నాయకులు పిలుచుకుంటున్న కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి రాజకీయాలు దూకు డుగా ఉన్నాయి. అయితే.. ఈ దూకుడు కేవలం ప్రత్యర్థులపైనే కాకుండా.. సొంత నేతలపై కూడా ఆమె చూపిస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వచ్చే స్థానిక ఎన్నికల్లో కడపను కైవసం చేసుకుని సత్తాచాటాలని భావిస్తున్నరెడ్డమ్మకు.. అంతర్గత పోరు ముమ్మృతిప్పలు పెడుతోంది. దీనిని తగ్గించుకుని అందరితోనూ కలివిడిగా ముందుకు సాగితే.. అప్పుడు రెడ్డమ్మ రాజకీయాలకు తిరుగు ఉండదని అంటున్నారు.కడప ఎమ్మెల్యేగా గెలిచిన రెడ్డెప్పగారి మాధవీ రెడ్డి దూకుడు వ్యూహాత్మకంగా సాగుతోంది. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ కంచు కోటగా ఉన్న కడప స్థానాన్ని దక్కించుకున్న ఆమె, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అసెంబ్లీలోనూ ప్రభుత్వ విప్‌గా దూసుకుపోతున్నారు. ప్రస్తుతం కడప రాజకీయాల్లో ఆమె శైలి, తాజా పరిణామాలు గమనిస్తే.. మిశ్రమ స్పందనే కనిపిస్తోంది. కడప మున్సిపల్ కార్పొరేషన్ ను వైసీపీ నుండి హస్తగతం చేసుకోవడమే లక్ష్యంగా ఆమె తన భర్త, టీడీపి జోనల్ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస రెడ్డితో కలిసి వ్యూహాలు రచిస్తున్నారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి డివిజన్లలో అభ్యర్థుల ఎంపికపై కేడర్‌తో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. కడప నగరం గత 20 ఏళ్లుగా సరైన అభివృద్ధికి నోచుకోలేదని, గత పాలకుల అసమర్థత వల్లే నగరం వెనుకబడిందని ఆమె పదే పదే విమర్శిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ వైఎస్ జగన్, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ వైఫల్యాలపై గట్టిగా గళం వినిపిస్తూ వార్తల్లో నిలిచారు. అయితే.. ఆమె మాటలకే పరిమితం అయ్యారన్న వాదన వినిపిస్తుండడం గమనార్హం.కడప మేయర్ సురేష్ బాబు- ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మధ్య చెత్త పన్ను, తాగునీరు, నగర అభివృద్ధి నిధుల విషయాలపై తీవ్ర స్థాయిలో విభేదాలు సాగాయి. "ఎమ్మెల్యే వర్సెస్ మేయర్" రాజకీయం కడపలో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో సురేష్‌బాబుపై వేటు పడింది. ఇది కొంత మేరకు ఎమ్మెల్యేకు కలిసి వచ్చినా.. పార్టీ పరంగా అంతర్గత పోరును ఆమె ఎదుర్కొంటున్నారు. కడప మేయర్ పీఠం కోసం భవిష్యత్తులో జరగబోయే పోటీపై టీడీపిలోనే అంతర్గత విబేధాలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా మాధవీ రెడ్డి వర్గానికి, పుత్తా నరసింహారెడ్డి కి మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీనిని తగ్గించుకునే దిశగా అడుగులు వేస్తే.. రెడ్డమ్మ రాజకీయాలకు తిరుగు ఉండదని చెబుతున్నారు. కానీ, దీనికి ఆమె ససేమిరా అంటున్నారు.

# సీట్ల సర్దుబాటుపై నాదెండ్ల కీలక వ్యాఖ్యలు !

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది. మరి కొద్ది రోజులలో నోటిఫికేషన్ విడుదల కానుంది అని అంటున్నారు. ముందుగా మునిసిపాలిటీలు, కార్పోరేషన్లు ఆ తరువాత జెడ్పీటీసీ ఎంపీటీసీలు, చివరిలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. దాంతో కూటమి పార్టీల మధ్య ఎన్నికల చర్చ కూడా పెద్ద ఎత్తున సాగుతోంది. ఇదిలా ఉంటే కూటమిలోని మూడు పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు ఏ విధంగా చేసుకుంటాయన్న ఆసక్తి అయితే ఏపీ రాజకీయాల్లో ఉంది. అదే సమయంలో జనసేన కోరినట్లుగా సీట్లు దక్కుతాయా అన్నది కూడా ఆ పార్టీలో చర్చగా ఉంది. ఈ క్రమంలో విశాఖలో జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికలల్లో సీట్లపైన ఎవరూ తొందరపడవద్దు అంటూ క్యాడర్ కి సూచించారు.

**కమిటీ ఏం చెప్పింది :**

ఇక జనసేన తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల విషయం మీద నియమించిన కమిటీ ఏ రకమైన నివేదిక ఇచ్చిందో కూడా పార్టీ సమావేశంలో నాదెండ్ల మనోహర్ పంచుకున్నారు. జనసేన కమిటీ ప్రతీ పార్లమెంట్ పరిధిలో ఏ పార్టీకి ఎంత బలం ఉంది అన్నదే నిర్ధారించి నివేదిక ఇచ్చింది అని అన్నారు. అంతే తప్ప ఎవరిని అభ్యర్థిగా పెట్టాలి అని చెప్పలేదని స్పష్టం చేశారు. అభ్యర్థుల గురించి చర్చ ఉండదని కేవలం పార్టీల మధ్యనే చర్చ అని కూడా ఆయన క్లారిటీ ఇచ్చారు. తొందరలో టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన నుంచి పవన్ బీజేపీ నేతలు కలసి నిర్వహించే సమావేశంలో సీట్ల విషయం తేలుతుందని నాదెండ్ల అన్నారు. ఇంకా అంతదాకా వ్యవహారం రానందువల్ల పార్టీ నేతలు కానీ కార్యకర్తలు కానీ ఊహాగానాలు నమ్మవద్దు అని నాదెండ్ల కోరారు.

**ఎన్డీయేని గెలిపించాలి :**

జనసేన ఎక్కడ పోటీలో ఉన్నా గెలిపిస్తూనే మొత్తం ఎన్డీయే కూటమిని గెలిపించేందుకు అంతా కృషి చేయాలని కోరారు నూటికి నూరు శాతం సీట్లు ఎన్డీయే పరం కావాలని నాదెండ్ల కోరారు. జనసేన నాయకులు కార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి జనసేన చేసిన అభివృద్ధి కార్యక్రమలాతో పాటు ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో చేసిన కార్యక్రమాల గురించి వివరించాలని నాదెండ్ల దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఒక్క ఓటరుని కలవాలని ఆయన సూచించారు. ప్రతీ ఓటూ చాలా ఇంపార్టెంట్ అని కూడా చెప్పారు.

**విశాఖ గెలుపుతోనే :**


విశాఖ గురించి కూడా నాదెండ్ల ప్రస్తావించారు. విశాఖ ఎన్నికలు చాలా ప్రాధాన్యతను కలిగి ఉంటాయని అన్నారు. ఉత్తరాంధ్రా మొత్తం మీద ఆ ప్రభావం పడుతుందని అన్నారు. అందువల్ల విశాఖలో జరిగే కార్పోరేషన్ ఎన్నికలను కార్యకర్తలు ఒక సవాల్ గా తీసుకోవాలని కోరారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు అంతా జనంతో మమేకం కావాలని వరసబెట్టి ఎన్నికలు ఉన్నాయని ఎక్కువ సమయం కూడా లేదని నాదెండ్ల చెప్పారు.

# ఇండోనేషియాలో వ్యభిచారం చేసిన మహిళకు 100కొరడా దెబ్బలు



ఇండోనేషియా అన్నంతనే లిబరల్ గా ఉండే ముస్లిం దేశంగా పేరుంది. అలాంటి దేశంలోని ఒక ప్రావిన్స్ లో అమలయ్యే షరియా చట్టాల గురించి తెలిస్తే ఒళ్లంతా చెమటలు పట్టాల్సిందే. తాజాగా వ్యభిచారం చేస్తున్న మహిళను గుర్తించిన అక్కడి పోలీసులు ఆమెకు బహిరంగంగా 100కొరడా దెబ్బలు కొట్టటమే కాదు.. ఆమె విపరీతమైన బాధతో విలవిలలాడి స్పృహ కోల్పోయిన వైనం సంచలనంగా మారింది. అయితే.. ఈ ఉదంతం గురించి విన్నంతనే ఇండోనేషియాలో ఇలానా? అన్న షాక్ కు గురి కావొచ్చు. ఎందుకంటే.. ఆ దేశంలోని బాలి లాంటి ప్రాంతంలో పూర్తి ఆధునికతతో కన్పిస్తుంది. అలాంటి దేశంలో ఇలాంటి కఠిన శిక్షలా? అన్న సందేహం రావొచ్చు. అయితే.. ఇక్కడే ఒక ట్విస్టు ఉంది.
ఇండోనేషియా మొత్తం 38 ప్రావిన్స్ సమాహారం. మనం రాష్ట్రాలుగా పిలిచే వాటిని వారు ప్రావిన్స్ గా పిలుస్తుంటారు. ఈ 38 ప్రావిన్స్ లలో 9 ప్రావిన్స్ లకు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి ఉంది. ఇందులో అచె ప్రావిన్స్ లో మాత్రమే కఠినమైన ఇస్లాం షరియా చట్టాలను అమలు చేస్తుంటారు. ఈ ప్రావిన్స్ జనాభా 55 లక్షలుగా చెబుతారు. పర్యాటకంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతానికి మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే.. ఆగ్నేయాసియాలో ఇస్లాం మతం మొదట అచె ప్రావిన్స్ ద్వారానే ఆ దేశంలోకి ప్రవేశించిందన్న పేరుంది. అందుకే.. ఆ ప్రావిన్స్ ను మక్కా ముఖద్వారంగా పేర్కొంటారు. ఈ కారణంగా అక్కడ షరియా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తారు. ఈ ప్రావిన్స్ లో షరియా చట్టాలు కఠినంగా అమలు చేస్తారు. పురుషుల విషయానికే వస్తే.. శుక్రవారం జరిగే ప్రత్యేక ప్రార్థనలకు ఏ పురుషుడైనా సరైన కారణం లేకుండా గైర్హాజరు అయితే అతడికి కొరడా దెబ్బల్ని శిక్షగా విధిస్తారు. ఇలా శుక్రవారం ప్రార్థనలు చేయకుండా తప్పించుకునే వారిని గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థ అక్కడ ఉంటుంది. అయితే.. బహిరంగంగా కొరడా దెబ్బల శిక్ష లేదంటే నిర్ణీత కాలం పాటు సామాజిక సేవను శిక్షగా విధిస్తారు.మహిళల విషయానికి వస్తే.. హిజాబ్ తప్పనిసరి. బహిరంగంగా కౌగిలింతలు..ముద్దులు ఇక్కడ నిషిద్ధం. బీచ్ లలో బికినీలు వేసుకోకూడదు. చివరకు పెళ్లి కాని యువతీ యువకులు ఒకే హోటల్ గదిలో ఉండకూడదు. ఇక్కడి హోటళ్లలో బస చేయాలంటే తప్పనిసరిగా మ్యారేజ్ సర్టిఫికేట్ ను ప్రూఫ్ గా చూపించాల్సి ఉంటుంది. ఇక్కడి హోటళ్లలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించే ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. వ్యభిచారానికి పాల్పడినా.. ఒకే రూంలో భార్యభర్తలు కాకుండా మరే ఇతర సంబంధాలతో ఎలాంటి సెక్స్ చేయకుండా ఉన్నప్పటికి వారికి కొరడా దెబ్బల శిక్షలు తప్పవు. అంతేకాదు మద్యం సేవించినా.. జూదం ఆడినా.. గే సెక్స్ చేసినా కొరడా దెబ్బలు తప్పవు. అంతేకాదు.. మహిళలు టైట్ దుస్తులు ధరించటం కూడా నేరమే. అందుకు కొరడా దెబ్బల శిక్ష తప్పదు.అయితే.. ఈ ప్రావిన్స్ లో ముస్లింలు.. హిందువులు.. క్రిస్టియన్లు నివసిస్తారు. ఈ షరియా చట్టం కేవలం ముస్లింలకు మాత్రమే వర్తిస్తాయి. ఇండోనేషియాలోని ఇతర ప్రావిన్స్ కు చెందిన ముస్లింలు ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టినంతనే వారికి కూడా ఇక్కడి నిబంధనలు వర్తిస్తాయి. విదేశీయులు సైతం ఈ ప్రావిన్స్ లో ఒళ్లు కనిపించకుండా నిండుగా దుస్తులు ధరించాల్సి ఉంటుంది. విదేశీ మహిళలకు హిజాబ్ ధరించాలన్న నియమం లేదు కానీ.. తగిన జాగ్రత్తలతో వ్యవహరించాల్సి ఉంటుంది.ఈ ప్రావిన్స్ కు పూర్తి భిన్నంగా బాలి ప్రావిన్స్ ఉంటుంది. ఇక్కడి నైట్ లైఫ్ ప్రపంచ వ్యాప్తంగా పేరుంది. బాలిలో ముస్లిం మహిళల మీద ప్రత్యేకంగా ఎలాంటి పరిమితులు ఉండవు. ఇక్కడి వారు ప్రాశ్చాత్య కల్చర్ తో కనిపిస్తారు. పార్టీయింగ్.. నైట్ లైఫ్ తో పాటు.. ఆంక్షలు అస్సలు లేని ప్రాంతంగా పేరుంది. ఒకేదేశంలో రెండు భిన్నమైన పార్శ్యాలున్న దేశంగా ఇండోనేషియాను చెప్పాలి. ఇంతకూ ఈ అచె ప్రావిన్స్ ఎక్కడ ఉంది అంటే.. రాజధాని జకర్తాకు చాలా దూరంలో పశ్చిమాన చివరలో ఉంటుంది. జకర్తా నుంచి అచె ప్రావిన్స్ లోని బంద అచె కు వెళ్లాలంటే విమానంలో దాదాపు 2.45 గంటలు ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే దాదాపు 2450కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. కనీసం రెండు రోజులకు పైనే డ్రైవ్ చేయాల్సి ఉంటుంది.ఈ ప్రావిన్స్ లో దశాబ్దాల తరబడి ప్రత్యేక దేశ పోరాటం జరుగుతోంది. దీనికి పరిష్కారంగా 2001-2005 మధ్య అక్కడి కేంద్ర ప్రభుత్వానికి స్థానిక గ్రూపులకు మధ్య ఒక ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఆ ప్రావిన్స్ కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి ఇచ్చారు. దీంతో.. అక్కడి వారు తమ సొంత షరియాచట్టాన్ని అమలు చేస్తుంటారు. విదేశీ పర్యాటకు ఇక్కడకు ఎక్కువగా వస్తుంటారు. దీనికి కారణం.. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన డైవింగ్.. స్నార్కెలింగ్ కు అద్భుతమైన ప్రాంతం. ఇక్కడి స్వచ్ఛమైన నీరు.. పగడపు దిబ్బలు చూసేందుకు విదేశీ పర్యాటకలను పెద్ద ఎత్తున ఆకర్షిస్తుంటాయి. 2004లో సునామీ సృష్టించిన బీభత్సాన్ని ప్రతిబింబించే 'సునామీ మ్యూజియం', సముద్ర అలల ధాటికి కొట్టుకు వచ్చి ఊరి మధ్యలో పడిపోయిన ఒక భారీ విద్యుత్ నౌకను చూసేందుకు విదేశీ టూరిస్టులు ఇక్కడకు వస్తుంటారు.తాజాగా వ్యభిచారం చేసి షరియా చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి ఒక మహిళకు బహిరంగంగా వంద కొరడా దెబ్బల శిక్షను విధించారు. సాధారణంగా 20-30కొరడా దెబ్బల్ని శిక్షగా విధిస్తారు. తాజాగా తీవ్రమైన శిక్ష విధించటం.. శిక్ష అమలు వేళ.. సదరు మహిళ తీవ్రమైన బాధతో చేతులు పైకెత్తి దయ చూపాలని వేడుకున్న వైనం సంచలనంగా మారింది. కొరడా దెబ్బలకు తాళ లేక ఆమె కాసేపటికే నేల మీద కుప్పకూలినట్లుగా చెబుతున్నారు. దీంతో శిక్ష అమలును కాసేపు ఆపి.. ఆమె కోలుకున్న తర్వాత మిగిలిన 60 కొరడా దెబ్బల శిక్షను విధించటం గమనార్హం. ఈ శిక్ష అమలు చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఆమె మాత్రమే కాదు.. అచెలో ఉన్న షరియా చట్టాన్ని ఉల్లంఘించినందుకు పదకొండు మందికి కొరడా దెబ్బల శిక్షల్ని విధించారు. అంతేకాదు.. పెళ్లి కాకుండానే స్త్రీ.. పురుషులు కలిసి ఉన్న నేరానికి 16-21 కొరడా దెబ్బల్ని శిక్షగా విధించారు.బాలి లాంటి పక్కా టూరిస్టు ప్రాంతం.. అచె లాంటి కఠిన ప్రాంతం ఒకే దేశంలో ఉండటం విశేషం. ఇండోనేషియాకు తరచూ వెళ్లే ఎంతోమంది పర్యాటకులు.. ఒకవేళ అచెకు వెళ్లాలని డిసైడ్ అయితే మాత్రం ఒళ్లు దగ్గర పెట్టుకొని నడుచుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రాంతానికి వెళ్లటానికి ముందు అక్కడి నిబంధనలు.. షరియా చట్టాల మీద పూర్తి అవగాహనతో వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే.. చిక్కుల్లో పడటం ఖాయం. బీకేర్ ఫుల్.

# ఉత్తర కొరియా అణుపరీక్షలు ఎంత డేంజర్ చెప్పిన తాజా రిపోర్టు



వరం కానీ ఆయుధం కానీ బాధ్యత కలిగిన వారికి చిక్కితే మంచి జరుగుతుందా? లేదా? అన్నది పక్కన పెడితే ఎవరికైనా హాని జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అందుకు భిన్నంగా మొండిగా.. మూర్ఖంగా వ్యవహరిస్తూ.. తన మాటే శాసనం అన్నట్లుగా వ్యవహరించే వారితో తలనొప్పులు ఖాయం. ఉత్తర కొరియా అధినేత కిమ్ కు అణుపరీక్షల అతి.. ఇప్పుడు ఆ దేశానికి మాత్రమే కాదు.. పలు దేశాలను డేంజర్ జోన్ లోకి నెట్టేశాయన్న విషయాన్ని తాజాగా ఒక అంతర్జాతీయ సైన్స్ జర్నల్ సైన్స్ లో ఒక అధ్యయనం తాజాగా పబ్లిష్ అయ్యింది. అందులో పేర్కొన్న అంశాలతో ప్రపంచ దేశాలు ఒక్కసారిగా ఉలిక్కిపడే పరిస్థితి.
ఇదేమీ అల్లాటప్పా అధ్యయనం కాదు. దీని మీద దక్షిణ కొరియాలోని పుసాన్ నేషనల్ వర్సిటీ.. చైనాలోని చెంగ్డూ వర్సిటీ ఆఫ్ టెక్నాలజీకి చెందిన శాస్త్రవేత్తలు 2008 నుంచి 2025 వరకు భూకంప తరంగాల డేటాను విశ్లేషించారు. ఇందులో భాగంగా అణు ఆయుధాల కోసం ఉత్తరకొరియా చేపట్టిన పరీక్షల కారణంగా ఏకంగా 1399గా భూకంపాలు చోటు చేసుకున్నట్లుగా లెక్క తేల్చారు. అదే పనిగా అణు పరీక్షల్ని మౌంట్ మంటప్ పర్వతం ప్రాంతం అడుగు భాగాన నిర్వహించారు. 2006 నుంచి 2017 మధ్య కాలంలో పుంగ్యే-రి పరీక్షా కేందంలోని మంటప్ పర్వతం కింద ఆరు భూగర్భ అణు పరీక్షల్ని నిర్వహించినట్లుగా గుర్తించారు. అణు పరీక్షల కారణంగా అక్కడి భూగర్భ పొరలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తేల్చారు.అత్యంత శక్తివంతమైన పేలుళ్ల కారణంగా ఆ ప్రాంతంలో శతాబ్దాలుగా నిద్రాణంగా ఉన్న భూగర్భ ఫాల్ట్ లైన్లు యాక్టివ్ కావటం ఇప్పుడు ఆందోళనకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సాధారణంగా పెద్ద పేలుళు చోటు చేసుకున్న కొన్నిరోజులు లేదంటే వారాల వ్యవధిలో తీవ్రత తగ్గేలా చేస్తోంది. కానీ.. అందుకు భిన్నమైన పరిస్థితి. ఇక్కడే మరో సందేహం మదిలో మెదులుతుంది. అణు పరీక్షలు జరిపిన అమెరికా, రష్యా, చైనా, భారత్.. పాకిస్తాన్ తో సహా మరే దేశంలో లేని విధంగా ఉత్తరకొరియాలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందని. దీనికి సమాధానం తాజా రిపోర్టులో పేర్కొన్నారు.అమెరికా, రష్యాలలో అణుపరీక్షలు జరిపినప్పుడు పేలుడు సంభవించిన కొన్ని వారాల్లోనే భూప్రకంపనలు పూర్తిగా తగ్గాయి. కానీ.. ఉత్తర కొరియాలో ఇందుకు భిన్న పరిస్థితులకు కారణం.. ఆ దేశం అనుసరించిన బాధ్యతారాహిత్యమేనని చెప్పాలి.అమెరికా లాంటి దేశాలు తమ వందలాది భూగర్భ పరీక్షలను వేర్వేరు ప్రాంతాల్లో.. విశాలమైన ఏడారుల్లో పెద్ద ఎత్తున నిర్వహించాయి. కానీ.. ఉత్తర కొరియా మాత్రం తన ఆరు అణు పరీక్షలను మౌంట్ మాంటాప్ అనే ఒక్క చిన్న పర్వత శ్రేణి పరిధిలో నిర్వహించటమే ఈ దుస్థితికి కారణం. ఒకేచోట పదే పదే విస్ఫోటనాలు చోటు చేసుకోవటంతో అక్కడి భూమి పొరలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. అన్నింటికి మించి 2017లో చేపట్టిన ఆరో అణుపరీక్ష హిరోషిమా మీద వేసిన బాంబు కంటే దాదాపు 10-16 రెట్లు శక్తివంతమైనదిగా చెబుతున్నారు. ఒక అంచనా ప్రకారం దీని బరువు 160-250 కిలో టన్నులుగా చెబుతున్నారు. ఈ భారీ పేలుడు పర్వతం లోపల పెద్ద సొరంగాలు కూలిపోవటమే కాదు.. భూమి ఆకారాన్ని దాదాపు మూడు మీటర్ల మేర మార్చేసినట్లుగా పేర్కొన్నారు.
సదరు పర్వతం కింద శతాబ్దాలుగా కదలికలు అన్నవే లేని పరిస్థితి నుంచి వరుస పేలుళ్లతో ఒక్కసారిగా యాక్టివ్ ఏర్పడి.. పేలుళ్ల కారణంగా ఏర్పడిన కొత్త పగుళ్లలోకి భూగర్భ జలాలు చేరాయి. దీంతో వాటి మధ్య ఒత్తిడిని పెంచటంతో రాళ్లు ఒకదానికొకటి జారి నిరంతరం భూకంపాలకు కారణంగా మారాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో రానున్న కాలంలో ప్రపంచానికి పొంచి ఉన్న ముప్పు ఏమిటన్న దానికి పలు అంచనాలు వినిపిస్తున్నాయి. అందులో మూడు ముఖ్యమైనవిగా చెబుతున్నారు.

1. మౌంట్ బేక్తు అగ్నిపర్వతం బద్ధలు కావటం
2. భయంకరమైన రేడియో ధార్మిక వ్యర్థాలు.. వాయువులు బయటకు లీక్ అయ్యే ముప్పు
3. భూగర్భ జలాలు విషతుల్యం కావటం

ఉత్తర కొరియా అణుపరీక్షలతో సంభవిస్తున్న భూకంపాలు భవిష్యత్తు ముప్పుల కారణంగా నాలుగు దేశాలు అత్యంత దారుణంగా ఎఫెక్టు అవుతాయని చెబుతున్నారు.
అందులో మొదటిది ఈ మొత్తం దరిద్రానికి కారణమైన ఉత్తర కొరియానే.మౌంట్ బేక్తు అగ్నిపర్వతం బద్దలైతే దాని శిఖరాగ్రాన ఉన్న సరస్సులోని 200 కోట్ల టన్నుల నీరు ఒక్కసారిగా ఉప్పొంగి ఉత్తరకొరియాలోని ర్యాంగ్ గాంగ్.. ఉత్తర హామ్ గ్యాంగ్ ప్రావిన్సులు పూర్తిగా మునుగుతాయి. అదే జరిగితే లక్షలాది మంది నిరాశ్రయులు అవుతారు. రేడియో ధార్మిక వ్యర్థాలు భూగర్భ జలాల్లోకి చేరితే పంట పొలాలు విషతుల్యమవుతాయి. అదే జరిగితే తీవ్ర ఆహారకొరతతో ఆ దేశం అల్లాడే పరిస్థితి.ఉత్తర కొరియా తర్వాత ఎక్కువ ప్రభావం పడే దేశం చైనా. అణుపరీక్షలు నిర్వహించిన ప్రాంతం చైనాకు సమీపంలో ఉండటంతో.. దీని ముప్పు ఎక్కువే. మౌంట్ బేక్తు అగ్నిపర్వతం బద్దలైతే దాని నుంచి వెలువడే లావా కారణంగా చైనాలోని జిలిన్ ప్రావిన్స్ దారుణంగా దెబ్బతింటుంది. సరిహద్దుల్లోని యాలు, తుమెన్ నదుల నీరు కలుషితమైతే చైనాలోని కోట్లాదిమంది ప్రజల తాగునీటి వ్యవస్థలు
తర్వాతి దేశం దక్షిణ కొరియా. ఒకే దీపకల్పంలో ఉండటంతో దక్షిణ కొరియా రాజధాని సియోల్ తో పాటు దేశ వ్యాప్తంగా కలుషిత వాతావరణం విస్తరించే ప్రమాదం ఉంది. ఇది ప్రజల దీర్ఘకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. మరో దేశం కూడా ప్రభావితమవుతుంది. అదే జపాన్. ఉత్తర కొరియాతో కాస్త దూరంగా ఉన్నా.. మౌంట్ బేక్తు లాంటి అగ్నిపర్వతం బద్దలైతే విమాన సర్వీసులు మొదలు.. అగ్నిపర్వత బూడిద ఆకాశంలో కిలోమీటర్ల ఎత్తున విస్తరించి.. కొన్ని వారాల పాటు సూర్యకాంతి భూమికి చేరదు.అంతేకాదు.. తూర్పు ఋసియా లాంటి కీలక ఆర్థిక హబ్ స్తంభించిపోవటంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులకు కారణమయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఇప్పుడు సముద్రగర్భ సరిహద్దు గడప వద్ద ఉంది. ఆ సమయంలో ఉద్భవించే ప్రశ్న.. మనం ఎంత లోతుకు వెళ్లగలం, ఎంత తవ్వగలం, ఎంత సంపద తీసుకురాగలమన్నది కాదు, సముద్రగర్భంపై సరైన అవగాహన లేకుండా కదిలించాల్సిన అవసరముందా? అని. సముద్ర గర్భంలో ఏముందో మనకు ఇప్పటికీ పూర్తిగా తెలియదు. అలాంటిచోటుకు వెళ్లగలిగే సామర్థ్యాన్ని భారత్ ఇప్పుడు సాధిస్తున్న తరుణంలో.. కదిలించాల్సిన అవసరముందా? అన్నది ప్రాధాన్యత కలిగిన ప్రశ్నే.

సముద్రం అడుగున ఖనిజాన్వేషణ భారత్‌కు కొత్తేమీ కాదు. మధ్య హిందూ మహాసముద్రంలో సుమారు 75,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో తవ్వకాలు చేసేందుకు అంతర్జాతీయ సంస్థ నుంచి భారత్‌కు అనుమతి ఉంది. ఆ ప్రాంతంలో నికెల్, రాగి, కోబాల్ట్, మాంగనీస్‌లాంటి లోహాలతో కూడిన దాదాపు 380 మిలియన్ టన్నుల చిన్నచిన్న రాళ్లు (‘నాడ్యూల్స్’) ఉన్నట్టు అంచనా. వీటి విలువ సుమారు 110 బిలియన్ డాలర్లని అంచనా. ఇందులో కేవలం 10 శాతం వాడుకున్నా, భారత్ శక్తి అవసరాలు వందేళ్లపాటు తీరిపోతాయని ప్రభుత్వమే చెబుతోంది. ఇందుకోసం భారత్ ‘మాత్స్య-6000’ అనే ప్రత్యేక జలాంతర్గామిని తయారు చేస్తోంది. ఇందులో ముగ్గురు మనుషులు కూర్చుని సముద్రంలో 6,000 మీటర్ల లోతుకు వెళ్లగలరు. అంటే సముద్రపు అడుగుభాగంలో 95 శాతం భాగానికి చేరుకోగలరు. ఇప్పటికే ‘వరాహ’ అనే ఒక తవ్వకపు యంత్రాన్ని 5,270 మీటర్ల లోతులో విజయవంతంగా పరీక్షించారు. ఇదే సమయంలో, సముద్రంలో 19 కొండల చుట్టూ చేసిన అధ్యయనాల్లో దాదాపు 1,300 రకాల జీవులను గుర్తించారు. వాటిలో 23 రకాలు ప్రపంచానికే కొత్తగా బయటపడ్డాయి. అంటే, మనం ఇంకా తెలుసుకోని ఎన్నో జీవులు అక్కడ ఉన్నాయి. అలాంటి తరుణంలో, ఇప్పుడు మనం అక్కడ తవ్వకాలు చేపట్టాలా? వద్దా? అని ఆలోచించాల్సిన బాధ్యత భారత్‌పై లేకపోలేదు!

సముద్ర గర్భానికి చేరగల సామర్థ్యం సాధించాం కనుక.. అక్కడ తవ్వకాలు చేపట్టాల్సిందేనని అనుకోవడం ప్రమాదకరమైన ఆలోచన. సముద్రం విషయంలో మరింత లోతైన ఆలోచన చేయకతప్పదు. ఎందుకంటే సముద్రం అడుగుభాగం ఇంకా మనకు పూర్తిగా తెలియని ప్రపంచం. అక్కడ కొత్త జీవులు దొరుకుతూనే ఉండటమే అందుకు నిదర్శనం! అలాంటి చోట పెద్దఎత్తున తవ్వకాలు జరిపితే ఏమవుతుందో మనం ఖచ్చితంగా చెప్పలేం. దీని అర్థం శాస్త్రాన్ని వ్యతిరేకించమని కాదు, ఏదైనా తిరిగి సరిచేయలేని పని చేసేముందు, మరింత అధ్యయనం చేయాలని మాత్రమే. విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలకు ఈ ఖనిజాలు నిజంగానే అవసరం కావచ్చు. కానీ ‘అవసరం’ అనే మాట, ‘తవ్వేయడానికి అనుమతి’ అని కాదు. తవ్వకాలు మొదలుపెట్టే ముందు కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి. ఈ ఖనిజాలు నిజంగా ఇంత పెద్ద మొత్తంలో అవసరమా? వేరే మార్గాలు ఏమైనా ఉన్నాయా? పాత వస్తువులను రీసైకిల్ చేయడం ద్వారా, తక్కువ వాడకం ద్వారా ఈ అవసరాన్ని తగ్గించుకోగలమా? అవసరం ఉందని ముందే అనుకోవడం కాదు, దాన్ని నిరూపించుకోవాలి. సముద్రం గురించి పరిశోధన చేయడం అంటే, తప్పకుండా

## లోతైన నైతిక ప్రశ్న!

తవ్వకాలు చేయాలని కాదు, కేవలం అధ్యయనం చేయడం వల్ల జ్ఞానం పెరుగుతుంది. అక్కడి జీవులు, పరిస్థితుల గురించి తెలుస్తుంది. దీనికి తవ్వకాలే అవసరం లేదు. కానీ తవ్వకాలు మొదలుపెడితే మాత్రం, సముద్రం అడుగుభాగం దెబ్బతింటుంది. కాబట్టి, “తక్కువ నష్టంతో ఎలా తవ్వాలి?” అని ఆలోచించే బదులు, “మనం అసలు తవ్వాలా?” అని మొదట ప్రశ్నించుకోవాలి. ఇప్పటివరకూ భారత్ కేవలం అన్వేషణ దశలోనే ఉంది కాబట్టి, భవిష్యత్తులో తవ్వకాలపై నిర్ణయం తీసుకునే ముందు కఠినమైన నియమాలు పెట్టుకోవడానికి ఇదే సరైన సమయం.

సముద్రం అడుగుభాగం ఇప్పుడు ఆర్థిక వృద్ధికి కొత్త మార్గంగా మారుతోంది. అయితే ఒకవైపు వాతావరణాన్ని కాపాడాలని, జీవులను రక్షించాలని కోరుకుంటూనే, మరోవైపు అక్కడ పరిశ్రమలు నడపాలని అనుకోవడం సరైనది కాదు. మనం వాడేసిన వస్తువుల వల్ల కలిగే నష్టాన్ని సముద్రంలోకి నెట్టేసే స్థలంగా అది మారకూడదు. ఏదైనా వస్తువును వాడుకోవడానికి వీలుగా మార్చేసి, దాన్ని ‘మంచి పద్ధతి’ అని పిలవడం సరైనది కాదు. నిజమైన అభివృద్ధి అంటే, తక్కువ వాడటం, పాత వస్తువులను మళ్లీ వాడుకోవడం, కొత్త మార్గాలు వెతకడం ద్వారా ప్రకృతిపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం. ఇదే భారత్ ప్రకటించిన ‘మిషన్ లైఫ్’ లక్ష్యం కూడా. కాబట్టి శాస్త్రం మనకు వనరులను జాగ్రత్తగా వాడటం నేర్పించాలి, అంతేకాక వాటిని అస్సలు వాడాల్సిన అవసరం లేనప్పుడు కూడా అది తెలియజేయాలి. శాస్త్రం అంటే కొత్త ప్రదేశాలను తవ్వకానికి తెరవడం మాత్రమే కాదు, ఏ ప్రదేశాలను తాకకుండా వదిలేయాలో చెప్పడం కూడా శాస్త్రం పనే. “మనం అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు” అని చెప్పగలగడం, “మనం వెళ్లగలం” అని నిరూపించడం కంటే గొప్ప విషయం.

ఈ విషయంలో ప్రపంచానికి ఒక మంచి ఉదాహరణగా భారత్ నిలవగలదు. సముద్రాన్ని కేవలం ఖనిజాల నిల్వగా కాకుండా, దాని సంపద కంటే విలువైన ప్రకృతి సంపదగా గుర్తించే ధైర్యం చేయగలదు. అధ్యయనం ద్వారా వచ్చిన జ్ఞానంతో, కొన్ని ప్రాంతాలను ముట్టుకోకుండా వదిలేయడమే మంచిదని నిర్ణయించుకోవచ్చు. అభివృద్ధి అంటే ప్రకృతిని ఎంత ఎక్కువగా వాడుకోగలమన్నది కాదు, మన అవసరాలు తీర్చుకుంటూనే, ప్రకృతిని ఎంతగా కాపాడుకోగలమన్నదే నిజమైన కొలమానం. ఇది ప్రకృతితో కలిసి జీవించే భారత సంప్రదాయాన్ని మరోసారి నిరూపించే అవకాశం. ఈ నిర్ణయం ఇవాళ తీసుకోవడం వల్ల రేపటి తరాలకు ఒక సురక్షితమైన సముద్రం మిగులుతుంది. డబ్బు, వనరుల కోసం ప్రతి మూలనూ తవ్వేయాల్సిన అవసరం లేదని ప్రపంచానికి చూపించే అవకాశం భారత్‌కు దక్కుతుంది. శాస్త్రం అభివృద్ధి చెందిన ప్రతిసారీ, దాన్ని డబ్బు సంపాదనకే వాడాలని లేదు, కొన్నిసార్లు, ఏం చేయకుండా ఉండటమే నిజమైన తెలివి. సముద్రం మనకు ఆహారం, వాతావరణ సమతుల్యత, ప్రాణవాయువు లాంటివి ఉచితంగా ఇస్తోంది. దాన్ని కొన్ని ఖనిజాల కోసం పాడుచేసుకుంటే, ఆ నష్టం డబ్బుతో కొలవలేనిది. అందుకే, ఇప్పుడు వేసే ప్రతి అడుగూ చాలా జాగ్రత్తగా, ఆలోచించి వేయాలి. చివరిగా చెప్పాలంటే -మనం ఎంత సాధించగలమన్నది కాదు, ఎంత సంరక్షించగలమన్నదే అసలైన విజయం!

పనికొచ్చే పలుకు



## ఇప్పుడిక.. ‘టెస్ట్‌ట్యూబ్’లవైపు

**ఏఐ ఇప్పుడు కోడ్‌నే కాదు, కణాలనూ కదిలిస్తోంది! చాట్‌బాట్‌ల నుంచి టెస్ట్ ట్యూబ్‌ల దాకా సాగిన ఆంత్రోపిక్ ప్రయాణం, నిశ్శబ్దంగానే ఒక కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టింది. అరుదైన వ్యాధులకు చికిత్స అన్వేషణలో భాగమని చెబుతున్నా, గోప్యత మాత్రం ప్రశ్నలను రేకెత్తిస్తోంది. టెక్నాలజీ ఇప్పుడు తెరలు దాటి, జీవశాస్త్రపు లోతుల్లోకి అడుగుపెడుతోంది.**

ఇప్పటివరకూ చాట్‌బాట్‌లు, కోడింగ్ టూల్స్‌కే పరిమితమైన కృత్రిమ మేధ (ఏఐ) రంగం ఇప్పుడు ప్రయోగశాలల్లోకి అడుగుపెడుతోంది. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్, శాన్ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ఒక ‘వెట్ ల్యాబ్’ను -అంటే భౌతిక జీవశాస్త్ర ప్రయోగాలు జరిపే ప్రయోగశాలను నిశ్శబ్దంగా ఏర్పాటు చేసినట్టు రాయిటర్స్ కథనం వెల్లడించింది. ఇప్పటివరకూ కంప్యూటర్‌లోనే (‘ఇన్ సిలికో’) జరిపే జీవశాస్త్ర పరిశోధనలకు భిన్నంగా, ఇకపై నిజమైన ప్రయోగాలు కూడా చేయనున్నట్టు కంపెనీ హెడ్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఎరిక్ కౌడరర్-అబ్రామ్స్ ధృవీకరించారు. “జీవశాస్త్రంలో అసలైన పరీక్ష ఎప్పటికీ నిజమైన ప్రయోగశాల పనిలోనే ఉంటుంది” అని ఆయన అభిప్రాయపడ్డారు.

అరుదైన వ్యాధులకు చికిత్సలు కనుక్కోవాలన్నదే తమ లక్ష్యమని కంపెనీ చెబుతున్నప్పటికీ, ఈ ల్యాబ్ నిర్దిష్టంగా ‘డ్రగ్ డిస్కవరీ’ కోసం కాదని ఒక ప్రతినిధి స్పష్టం చేశారు, అయితే అంతకుమించి వివరాలు వెల్లడించలేదు. ల్యాబ్ పరిమాణం, సిబ్బంది సంఖ్య, భద్రతాస్థాయి వంటి కీలక వివరాలేవీ కంపెనీ బహిర్గతం చేయలేదు. ఈ గోప్యతే అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ముఖ్యంగా, తమ ఏఐ మోడళ్లు జీవాయుధాల తయారీకి దుర్వినియోగం కావచ్చని పదేపదే హెచ్చరించే అదే కంపెనీ, స్వయంగా జీవశాస్త్ర ప్రయోగశాలను నడపడం ఒక వైరుధ్యంగా కనిపిస్తోంది.

ఇది ఒక్క ఆంత్రోపిక్‌కే పరిమితమైన పరిణామం కాదు. నొవార్టిస్ మాజీ సీఈఓను తన బోర్డులో చేర్చుకోవడం, సుమారు 400 మిలియన్ డాలర్లకు ‘కోఎఫిషియంట్ బయో’ అనే స్టార్టప్‌ను కొనుగోలు చేయడం, 60కి పైగా శాస్త్రీయ డేటాబేస్‌లతో అనుసంధానమైన ‘క్లాడ్ సైన్స్’ అనే వర్క్‌బెంచ్‌ను ప్రారంభించడం వంటివి చూస్తే, ఇది జీవశాస్త్ర రంగంలోకి ఏఐ కంపెనీల భారీ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది. సంప్రదాయ ఔషధ కంపెనీలు ఆర్థికంగా లాభసాటి కానందున వదిలేసిన అరుదైన వ్యాధుల పరిశోధనపై దృష్టి పెడతామని కంపెనీ చెబుతున్నా, భారీ కంప్యూటింగ్ శక్తి, డేటా వెనుక ఉన్న ఏఐ దిగ్గజాలు ఇప్పుడు ఔషధ రంగంలోకి కూడా విస్తరించడం పరిశ్రమ దృక్కోణాన్నే మారుస్తోంది. ఏఐ సామర్థ్యాలు కంప్యూటర్ తెరలు దాటి, నిజమైన జీవకణాల దాకా చేరుకుంటున్న ఈ పరిణామం, భవిష్యత్తులో ఔషధ పరిశోధన వేగాన్ని పెంచవచ్చు లేదా కొత్త నైతిక, భద్రతా సవాళ్లను తీసుకురావచ్చు.. రెండు అవకాశాలూ సమానంగా ఉన్నాయి.

# అమలుతోనే అసలు విజయం!




**క్వాంటమ్ నుంచి క్వాలిటీ ఉద్యోగాల దాకా, పెట్టుబడుల జాబితా అమరావతిలో మరింత పొడవుగా పెరుగుతోంది. కాగితాలపై కోట్లు, గణాంకాల్లో లక్షల ఉద్యోగాలు కనిపిస్తున్నా, అసలైన ప్రశ్న ఇంకా మిగిలే ఉంది - ఇవి ఎప్పుడు నేలపైకి వస్తాయి? ఆమోదాల ప్రకటనలతో ఆగిపోకుండా, గడువులోగా గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వానిదే. హామీలు నిజమైతేనే, ఈ పెట్టుబడుల పరుగుకు అర్థం ఉంటుంది.**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ప్రవాహం వార్తల్లో ఉంటూనే ఉంది. తాజాగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎసఐపీబీ) సమావేశంలో మొత్తం 28 పారిశ్రామిక ప్రతిపాదనలకు రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో రూ.526.25 కోట్ల పెట్టుబడితో పది ఐటీ ప్రాజెక్టులకు ప్రత్యేకంగా ఆమోదం లభించింది. వీటి ద్వారా 8,896 ఉద్యోగాలు లభించనున్నాయి. వీటిలో విశాఖపట్నంలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ కార్యకలాపాల విస్తరణ ఒకవైపు ఉండగా, అమరావతి కేంద్రంగా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆరు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం మరో ముఖ్యాంశం. సృష్టి క్వాంటమ్, క్వాంటమ్ కోడాన్, ట్రైక్వాంటా ల్యాబ్స్, అరోహాక్ టెక్నాలజీస్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు అమరావతిలో క్వాంటమ్ హార్డ్‌వేర్, నానో ఫ్యాబ్రికేషన్, ఏఐ-ఆధారిత బయోటెక్నాలజీ, ఫోటోనిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పరిణామం కాదు.. ఇప్పటివరకూ జరిగిన 21 ఎస్ఐపీబీ సమావేశాల్లో మొత్తం 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, వీటి ద్వారా రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతోంది. తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతూ ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయాలన్న ఆలోచన, కొప్పర్తి-తిరుపతి-లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లను విస్తరించాలన్న ప్రణాళిక, రేర్ ఎర్త్ మినరల్స్ ప్రాసెసింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న యోచన -ఇవన్నీ ఏపీని భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞాన కేంద్రంగా నిలబెట్టాలన్న విస్తృత వ్యూహంలో భాగంగా కనిపిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్‌లాంటి అత్యంత అధునాతన, ప్రయోగాత్మక దశలో ఉన్న రంగంలో దేశంలోనే మొట్టమొదటి హైబ్రిడ్ క్వాంటమ్ కంప్యూటింగ్ హార్డ్‌వేర్ తయారీని అమరావతిలో చేపట్టనున్నట్టు ప్రకటించడం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తోంది.

అయితే, ఈ గణాంకాలను చూసినప్పుడు ఒక ప్రాథమిక వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ఎస్ఐపీబీ ఆమోదం అంటే పెట్టుబడి వాస్తవంగా వచ్చేసినట్టు కాదు, కేవలం ఒక ప్రతిపాదనకు ప్రభుత్వ అనుమతి లభించడం మాత్రమే. రూ.14.05 లక్షల కోట్ల మొత్తం పెట్టుబడుల ప్రకటన, 10.79 లక్షల ఉద్యోగాల వాగ్దానం భారీ సంఖ్యలే అయినప్పటికీ, వీటిలో ఎంతశాతం వాస్తవంగా భూమిపైకి వచ్చాయి, ఎన్ని యూనిట్లు ఉత్పత్తిని ప్రారంభించాయి, ఎంతమందికి నిజంగా ఉద్యోగాలు లభించాయి అనే లెక్క వేరుగా ఉంటుంది. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా పెట్టుబడుల ఆకర్షణ సదస్సులు, ఎంఓయూలు, బోర్డు ఆమోదాలు హడావుడిగా జరగడం సర్వసాధారణమే. కానీ వాటిలో ఎంతశాతం చివరకు కర్మాగారాలుగా మారి, పొగగొట్టాలు వెలిగించాయన్నదే అసలైన కొలమానం. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పరోక్షంగా అంగీకరించినట్టు కనిపిస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల గడువు విధించి, ఆ వ్యవధిలోగా పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించడం, ఆమోదం పొందడం ఒక్కటే సరిపోదని, గ్రౌండ్ కావడం అసలైన సవాలని ప్రభుత్వమే గుర్తించినట్టు స్పష్టం చేస్తుంది. అలాగే, నవంబర్‌లో జరగనున్న భాగస్వామ్య సదస్సు (పార్ట్‌నర్‌షిప్ సమిట్)కు కేవలం 50 రోజుల సమయమే మిగిలి ఉందని, అప్పటికల్లా గతంలో కుదిరిన ఒప్పందాలు వాస్తవరూపం దాల్చాలని సీఎం అధికారులకు గుర్తుచేయడం కూడా, గత ప్రకటనల్లో గ్రౌండింగ్ ఆలస్యమవుతున్న వాస్తవాన్ని పరోక్షంగా అంగీకరించడమే.

క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులు రావడం సాంకేతికంగా గర్వకారణమే అయినా, ఇవి ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్న, ప్రపంచవ్యాప్తంగా కూడా వాణిజ్యపరంగా పూర్తిగా స్థిరపడని రంగాలు. కేవలం రూ.9 కోట్లనుంచి రూ.2,700 కోట్ల వరకూ విభిన్న స్థాయిల్లో ఉన్న ఈ క్వాంటమ్ ప్రాజెక్టులు, వాటి ప్రకటిత ఉద్యోగాల సంఖ్య (45నుంచి 3,000 దాకా) చూస్తే, వీటిలో కొన్ని ఇప్పటికే స్థిరపడిన సంస్థల విస్తరణలు కాగా, మరికొన్ని కొత్తగా ఏర్పడుతున్న చిన్న సంస్థల ప్రతిపాదనలు మాత్రమే. వీటిని ఒకే గాటన కట్టి భారీ విజయంగా చిత్రీకరించే బదులు, ఏవి వాస్తవానికి దగ్గరగా ఉన్నాయో, ఏవి కేవలం ఆకాంక్షాత్మక ప్రకటనలో అనే విభజన చేయడం ప్రభుత్వ విశ్వసనీయతకు మేలు చేస్తుంది.

మంత్రి నారా లోకేష్ ఐటీ, భవిష్యత్ సాంకేతిక రంగాల్లో చూపిస్తున్న చొరవను తక్కువ చేయలేం. దేశ, విదేశీ కంపెనీలను రాష్ట్రానికి రప్పించే ప్రయత్నాలు, తైవాన్‌తో సంప్రదింపులు, స్కిల్ మ్యాపింగ్ ద్వారా యువతను సన్నద్ధం చేసే ఆలోచన హర్షణీయమైనవే. అయితే, పెట్టుబడులు ఆకర్షించడం అనేది యుద్ధంలో సగం మాత్రమే -మిగతా సగం, వాటిని వాస్తవరూపంలోకి తీసుకురావడంలోనే ఉంది. భూసేకరణ ఆలస్యాలు, అనుమతుల జాప్యం, విద్యుత్-నీటి వసతుల కొరత, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి లభ్యత వంటి ఆచరణాత్మక అడ్డంకులు ఎదురైతే, ఎంత భారీ ప్రకటన అయినా కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదముంటుంది. అందుకే, ప్రతి ప్రాజెక్టుకు నిర్దేశించిన ఆరు నెలల గడువును ప్రభుత్వం నిజాయితీగా అమలు చేసి, ఏ ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయో, ఎందుకు ఆలస్యమవుతున్నాయో పారదర్శకంగా బహిర్గతం చేయాలి. కేవలం కొత్త ఎంఓయూలు, కొత్త ఆమోదాల ప్రకటనలతో సరిపెట్టుకోకుండా, ఇప్పటికే ఆమోదం పొందిన 387 ప్రాజెక్టుల్లో ఎన్ని వాస్తవంగా ఉత్పత్తిని ప్రారంభించాయో, ఎంతమందికి నిజంగా ఉద్యోగాలు లభించాయో కాలానుగుణంగా లెక్క తేల్చి ప్రజల ముందు ఉంచడం అవసరం. అప్పుడే ఈ పెట్టుబడుల ప్రవాహం కేవలం ప్రచార వాక్యాలకే పరిమితం కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, యువత భవిష్యత్తును నిజంగా మార్చే శక్తిగా నిలుస్తుంది. సాధించడం ఒక్కటే విజయం కాదు.. సాధించినదాన్ని నేలపైకి తీసుకురావడమే అసలైన విజయం! ■



**చాలామంది ఉద్యోగం, పిల్లల పెంపకం, ఆరోగ్యం విషయంలో ఎంతో బాధ్యతగా ఉంటారు. కానీ ఆలోచనల విషయానికి వచ్చేసరికి క్రమశిక్షణ కోల్పోతారు. ప్రతి ప్రతికూల ఆలోచననూ లోపలికి అనుమతించి భయం, ఆందోళనతో జీవిస్తుంటారు. అలాకాకుండా, మీ ఆలోచనలపట్ల కూడా బాధ్యతగా ఉండండి. మిమ్మల్ని వెనక్కి లాగే, భయపెట్టే ఆలోచనలకు మనసులో చోటు ఇవ్వకండి. మీ శరీరానికి ఏది మంచిదో ఏది కాదో జాగ్రత్తగా ఎంచుకున్నట్టే, మీ మనసులోకి ఏ ఆలోచన రావాలో కూడా మీరే నిర్ణయించుకోవాలి. ఆలోచనలపై నియంత్రణ సాధించినవాడే, జీవితంపై నిజమైన నియంత్రణ సాధించినవాడు.**

-మహాదేవ

వింతల్లో వింతలు

## కతార్ ‘బేబీ జెయింట్’




13 ఏళ్ల వయసు... 6 అడుగుల 11 అంగుళాల ఎత్తు! ఇది సినిమా కథ కాదు, ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో నిజంగా జరిగిన విషయం. కతార్ జట్టుకు చెందిన మొబారక్ మూసా ధీక్ మదుత్ అనే బాలుడు, మూడు మ్యాచ్‌ల్లో ఏకంగా 40 పాయింట్లు కొట్టి, తన సీనియర్ సహచరులనే వెనక్కి నెట్టేశాడు. వయసు 13 అని అధికారికంగా చెప్పుకున్నా, ఆటతీరు మాత్రం అనుభవజ్ఞుడైన ప్రొఫెషనల్‌ను తలపిస్తోందని ఆటగాళ్లే ఆశ్చర్యపోతున్నారు.

దక్షిణ సూడాన్‌లో పుట్టి, తర్వాత కతార్ పౌరసత్వం పొందిన ఇతడి అసలు వయసుపైనే నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వయసు ఎంతైనా, ఎత్తు మాత్రం అబద్ధం చెప్పదు కదా!

# ఎండాకాలంలో మంచి మిత్రుడు... ఈ పండు!

- వేసవిలో వేడి నుంచి ఉపశమనం ఇచ్చే కర్బూజా
- శరీరానికి కావాల్సిన నీటిని అందించి చల్లబరిచే గుణం
- రోగనిరోధక శక్తిని పెంచి, కంటి చూపును మెరుగుపరిచే విటమిన్లు
- బరువు తగ్గడంలో సహాయపడే ఫైబర్, తక్కువ క్యాలరీలు
- చర్మ సౌందర్యాన్ని, గుండె ఆరోగ్యాన్ని కాపాడే గుణాలు



మండే ఎండలు, పెరిగిన ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న వేళ.. మన శరీరానికి చల్లదనాన్ని, ఉపశమనాన్ని ఇచ్చే అద్భుతమైన పండు కర్బూజా. అందుకే దీన్ని వేసవి కాలంలో మంచి మిత్రుడు అని పిలుస్తారు. ఇందులో 90 శాతానికి పైగా నీరే ఉండటం వల్ల, ఇది శరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడి, తక్షణ శక్తిని అందిస్తుంది. కేవలం దాహాన్ని తీర్చడమే కాదు, కర్బూజాలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలున్నాయి. విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్ ఏ, బీటా కెరోటిన్‌లు కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనిలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను సులభతరం చేసి, మలబద్ధకం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. కర్బూజాలో క్యాలరీలు, కొవ్వు పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, వేసవిలో తీవ్రంగా వేధించే వడదెబ్బ నుంచి కూడా ఇది రక్షణ కల్పిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే, ఇన్ని ప్రయోజనాలున్నాయని అతిగా తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మితంగా తీసుకుంటేనే కర్బూజా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

# డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తింటున్నారా... అయితే ఇది మీకోసమే!

- అతిగా డ్రై ఫ్రూట్స్ తింటే అనారోగ్య సమస్యలు తప్పవంటున్న నిపుణులు
- బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, బ్లడ్ షుగర్ పెరుగుదల ప్రధాన దుష్ప్రభావాలు
- రోజుకు 20 నుంచి 30 గ్రాముల డ్రై ఫ్రూట్స్ మాత్రమే తీసుకోవాలని నిపుణుల సూచన
- డయాబెటిస్, అధిక బరువు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి



ఆరోగ్యకరమైన స్నాక్స్ అనగానే చాలామందికి డ్రై ఫ్రూట్స్ గుర్తొస్తాయి. వీటిలో పోషకాలు సమృద్ధిగా ఉండటం, తక్షణ శక్తినివ్వడంతో చాలామంది రోజూ తీసుకుంటారు. అయితే, ఆరోగ్యానికి మంచిది కదా అని వీటిని కూడా అతిగా తినడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఎందుకంత ప్రమాదం?**

బాదం, వాల్‌నట్, జీడిపప్పు, ఎండు ద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు, శరీరానికి శక్తిని అందిస్తాయి. కానీ, వీటిలో క్యాలరీలు, సహజ చక్కెరల శాతం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని మోతాదుకు మించి తీసుకోవడం వల్ల పలు దుష్ప్రభావాలు ఎదురవుతాయి.

**అతిగా తింటే ఏమవుతుంది?**

బరువు పెరగడం: డ్రై ఫ్రూట్స్‌లో క్యాలరీలు అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే శరీరంలో క్యాలరీలు పెరిగిపోయి సులభంగా బరువు పెరుగుతారు.

జీర్ణ సమస్యలు: వీటిలో ఉండే అధిక ఫైబర్ వల్ల ఎక్కువగా తిన్నప్పుడు కడుపు ఉబ్బరం, గ్యాస్, కొన్నిసార్లు డయేరియా వంటి సమస్యలు తలెత్తుతాయి.

బ్లడ్ షుగర్ స్పైక్స్: ముఖ్యంగా ఎండు ద్రాక్ష, ఖర్జూరం వంటి వాటిలో సహజ చక్కెరలు ఎక్కువ. వీటిని అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి మరింత ప్రమాదకరం.

**రోజుకు ఎంత తినాలి?**

ఆరోగ్యంగా ఉన్న పెద్దలు రోజుకు ఒక చిన్న గుప్పెడు (సుమారు 20-30 గ్రాములు) డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది. ఉదాహరణకు 5-6 బాదం పప్పులు, 2-3 వాల్‌నట్స్, కొన్ని ఎండు ద్రాక్షలు కలిపి తీసుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు, మధుమేహులు, జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఉదయం పూట లేదా వ్యాయామానికి ముందు వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా మితంగా తీసుకున్నప్పుడే దాని పూర్తి ప్రయోజనాలు అందుతాయని గుర్తుంచుకోవాలి.

# విటమిన్ 'సి'తో ఇమ్యూనిటీకి భరోసా.. ఈ ఆహారాలు రోజూ తీసుకుంటున్నారా?

- శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ సి కీలకం
- ఉసిరి, నారింజ, జామ వంటి పండ్లలో విటమిన్ సి పుష్కలం
- విటమిన్ సి చర్మ ఆరోగ్యాన్ని, జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది
- క్యాప్సికం, బ్రోకలి వంటి కూరగాయలు కూడా మంచి ఎంపిక

**మారుతున్న జీవనశైలి, వాతావరణ పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి రోగనిరోధక శక్తి ఎంతో ముఖ్యం. ఈ ఇమ్యూనిటీని సహజసిద్ధంగా పెంపొందించడంలో విటమిన్ 'సి' కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మన శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా చర్మ ఆరోగ్యాన్ని, జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. విటమిన్ 'సి' పుష్కలంగా లభించే కొన్ని ముఖ్యమైన ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**




మనకు విటమిన్ 'సి' అనగానే గుర్తొచ్చే వాటిలో ఉసిరి, నారింజ, నిమ్మకాయ ప్రధానమైనవి. ఉసిరి రోగనిరోధక శక్తిని అద్భుతంగా పెంచుతుంది. నారింజ పండు శరీరంలో కొల్లాజెన్ తయారీకి సహాయపడి అలసటను దూరం చేస్తుంది. నిమ్మకాయ శరీరాన్ని డీటాక్స్ చేసి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. జామపండు కూడా విటమిన్ సి కి మంచి మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, శరీర రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేస్తుంది. వీటితో పాటు బొప్పాయి, స్ట్రాబెర్రీలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బొప్పాయి జీర్ణవ్యవస్థకు మేలు చేయగా, స్ట్రాబెర్రీలు గుండె ఆరోగ్యానికి, చర్మ కాంతికి దోహదపడతాయి. కూరగాయల విషయానికి వస్తే, క్యాప్సికం కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. బ్రోకోలి వంటివి కూడా పోషకాలతో నిండి ఉండి, జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఈ పండ్లు, కూరగాయలను మీ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా సహజంగానే ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# కడుపు నిండా శ్వాస



కడుపు నిండా తింటుంటాం. మరి ఎప్పుడైనా కడుపు నిండా శ్వాసించారా? ఇదేం విచిత్రమని అనుకోకండి. ఓసారి పిల్లలు ఎలా శ్వాస తీసుకుంటున్నారో చూడండి. వాళ్లు నిద్రిస్తున్నప్పుడు ఛాతీ కన్నా కడుపు పైకీ కిందికీ కదలటం గమనించే ఉంటారు. శ్వాస తీసుకోవటానికి ఇదో సహజమైన విధానం. గాఢంగా శ్వాస తీసుకోవటానికి తోడ్పడే దీన్ని వైద్యపరంగా డయాఫ్రమాటిక్ బ్రెత్ అంటుంటారు. మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గటానికిది ఎంతగానో తోడ్పడుతుంది. మీకు ఆందోళన, ఒత్తిడి కలగజేస్తున్నవేంటో చెప్పమని ఎవరినైనా అడిగారనుకోండి. ఒక్కటేంటి? బోలెడన్ని కారణాలను ఏకరవు పెడుతుంటారు. నిజమే. రకరకాల అంశాలు ఆందోళన, ఒత్తిడిని ప్రేరేపిస్తుంటాయి. వీటికి ఎలా ప్రతిస్పందిస్తున్నామనే దాన్ని బట్టి శ్వాస తీసుకుంటుంటాం. సాధారణంగా ఏదైనా ప్రమాదం ఎదురైనప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి లేదా పారిపోవటానికి తోడ్పడే ప్రతిస్పందన ప్రేరేపితమవుతుంది. అప్పుడు గుండె, కండరాలు వేగంగా పనిచేయటం.. వీటికి తగినంత ఆక్సిజన్‌ను అందించటానికి శ్వాస వేగం పెరగటం దానంతటదే జరుగుతుంది. ఇది పరిణామక్రమంలో అబ్బిన రక్షణ ప్రక్రియే కావచ్చు గానీ ఇప్పుడు జంతువుల దాడి వంటి ముప్పులేవీ లేవు. అయినా వ్యక్తిగత విభేదాలు, ఉద్యోగ వ్యవహారాలు, ట్రాఫిక్ జామ్‌లు, పని ఒత్తిళ్లు, లక్ష్యాల వంటివన్నీ ఆధునిక ఒత్తిడి కారకాలుగా పరిణమిస్తున్నాయి. ఇలాంటి రోజువారీ ఒత్తిడి, ఆందోళన తగ్గటానికి గాఢ శ్వాస ఎంతో మేలు చేస్తుంది. మన ఊపిరితిత్తుల అడుగున గుమ్మటం ఆకారంలో డయాఫ్రం అనే కండర పొర ఉంటుంది. ఇది శ్వాస ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. శ్వాస తీసుకున్నప్పుడు డయాఫ్రం సంకోచించి, కిందికి కదులుతుంది. దీంతో ఛాతీ కుహరంలో ఎక్కువ ఖాళీ ఏర్పడి, ఊపిరితిత్తులు వ్యాకోచించటానికి వీలు కల్పిస్తుంది. శ్వాస వదిలినప్పుడు డయాఫ్రం వదులై, పైకి ఛాతీ కుహరంలోకి కదులుతుంది. నిజానికి గాఢ శ్వాస తీసుకోవటానికి దీన్ని ఎలా వాడుకోవాలో పుట్టినప్పటి నుంచే మనకు తెలుసు. అయితే వయసు మీద పడుతున్నకొద్దీ దీన్ని మరచిపోతుంటాం. రోజువారీ ఎదురయ్యే ఒత్తిళ్ల దగ్గరి నుంచి నాజూగ్గా కనిపించటానికి కడుపును 'లోపలికి లాక్కోవటం' వంటి రకరకాల కారణాలతో 'కడుపు నిండా శ్వాస తీసుకునే పద్ధతి'ని మరచిపోతున్నాం. దీన్ని తిరిగి అలవాటు చేసుకోగలిగితే మరింత ఎక్కువ ఆక్సిజన్ లభించేలా చూసుకోవచ్చు. మరో మంచి విషయం- వేగస్ నాడి ఉత్తేజితం కావటం. మెడ కింది నుంచి ఛాతీ ద్వారా పెద్దపేగు వద్దకు విస్తరించే ఈ నాడి విశ్రాంతి ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. దీంతో గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి. మానసిక ఒత్తిడి, ఆందోళనా తగ్గుముఖం పడతాయి.

సాధన ఇలా..

**వెల్లకిలా పడుకొని, మోకాళ్లను పైకి లేపాలి. (కూర్చొనీ చేయొచ్చు)**

ఒక చేతిని ఛాతీపై, మరో చేతిని కడుపు మీద ఆనించాలి.

ముక్కు ద్వారా నెమ్మదిగా, కడుపును ఉబ్బిస్తూ గాఢంగా శ్వాస తీసుకోవాలి. ఛాతీ మీదుండే చేయి స్థిరంగా అలాగే ఉండేలా, కడుపు మీది చేయి పైకి కదిలేలా చూసుకోవాలి.

తర్వాత కడుపు కండరాలను బిగిస్తూ, లోపలికి లాక్కుంటూ పెదవుల ద్వారా శ్వాస వదలాలి. కడుపు మీది చేయి కిందికి యథాస్థానానికి వచ్చేలా చూసుకోవాలి.

ఇలా 5 నుంచి 10 నిమిషాలు సాధన చేయాలి. వీలైతే రోజులో చాలాసార్లు చేసినా మంచిదే. ఒకసారి ఈ విధానం అలవాటయ్యాక కూర్చొని, నిల్చొని కూడా చేయొచ్చు.

తేలికైన పద్ధతిలో

**కడుపుతో శ్వాస తీసుకోవటం తెలియకపోతే ఇలా ప్రయత్నించి చూడండి.**

కుర్చీలో కూర్చొని, ముందుకు వంగాలి.

మోచేతులను మోకాళ్ల మీద ఆనించాలి.

మామూలుగా శ్వాస తీసుకోవాలి.

ఈ భంగిమ కడుపుతో శ్వాస తీసుకునేలా చేస్తుంది. ఎలా శ్వాస తీసుకుంటున్నారో ఇట్టే తెలిసిపోతుంది.

# ఆసియా గేమ్స్‌లో నఖ్వీ చేతుల మీదుగా మెడల్స్: బీసీసీఐ ఏమందంటే!



హైదరాబాద్ పెన్ పవర్: ఆసియా గేమ్స్ 2026 ప్రారంభానికి ముందే భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య మళ్లీ తీవ్ర ఉద్రిక్తత స్టార్ట్ అయింది. ఆసియా కప్‌లో బీసీబీ ఛైర్మన్, ఏసీసీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు టీమిండియా నిరాకరించిన సంగతి తెలిసిందే. కానీ జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతలుగా నిలిస్తే, అతడి చేతుల మీదుగానే గోల్డ్ మెడల్స్ తీసుకోవాల్సి రావచ్చుననే వార్త ఇప్పుడు క్రీడా ప్రపంచంలో తీవ్ర సంచలనం రేపుతోంది.

**నో చెబితే యాక్షన్: ఓసీఏ రూల్స్‌తో ఇరకాటంలో భారత్**

ఈ అంశంపై ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) నిబంధనలు బీసీసీఐని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఆర్టికల్ 66 ప్రకారం విక్టరీ సెరెమనీలో మెడల్స్ ప్రెజెంట్ చేసే అధికారం ఓసీఏ అధ్యక్షుడికి ఉంటుంది. ఒకవేళ ఆయన పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి, పీసీబీ చీఫ్ అయిన మొహ్సిన్ నఖ్వీకి ఆ బాధ్యత అప్పగిస్తే, భారత అథ్లెట్లు కచ్చితంగా అతడి చేతుల మీదుగానే మెడల్స్ స్వీకరించాల్సి ఉంటుంది. ఓసీఏ నిబంధనల ప్రకారం రాజకీయ లేదా ఇతర కారణాలతో విజేతల వేదికపై మెడల్స్ తీసుకోవడానికి నిరాకరిస్తే దాన్ని ఆసియా గేమ్స్‌ను అవమానించినట్లుగా పరిగణించి, భారత జట్టుపై క్రమశిక్షణా చర్యలు (ఐఓసీ/ఓసీఏ సస్పెన్షన్) తీసుకునే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**ఆసియా కప్‌లో బీసీసీఐ బిగ్ షాక్:**

ఇటీవలే ముగిసిన మహిళల ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టు.. ఏసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. అంతకుముందు పురుషుల ఆసియా కప్‌లోనూ భారత జట్టు నఖ్వీ నుంచి మెడల్స్ అందుకోవడానికి సున్నితంగా నో చెప్పేసింది. పాకిస్థాన్ ప్రభుత్వంతో ఉన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతలతో బీసీసీఐ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు ఆసియా గేమ్స్ పోడియంపై మళ్లీ అదే వివాదం రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

**ముందు గెలవనివ్వండి.. అప్పుడు చూద్దాం: బీసీసీఐ**

ఈ వివాదంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ప్రస్తుతం మా దృష్టంతా మ్యాచ్‌లు గెలవడంపైనే ఉంది. ముందుగా మా జట్టు ఫైనల్ చేరి పోడియం వరకు వెళ్లాలి.. ఆ క్షణంలో ఉన్న పరిస్థితులు, ప్రోటోకాల్స్‌ను బట్టి మేము తగిన నిర్ణయం తీసుకుంటాం.. ఇంకా జరగని విషయాల గురించి ముందే వ్యాఖ్యానించడం సరికాదు.. ప్లేయర్లు, బోర్డు కేవలం పసిడి పతకాలు సాధించడంపైనే ఫోకస్ పెట్టారని స్పష్టం చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్న భారత పురుషుల, మహిళల జట్లు గోల్డ్ మెడల్స్ సాధించడం ఖాయంగా కనిపిస్తుండటంతో, విక్టరీ ప్రెజెంటేషన్ సమయానికి ఈ స్పోర్ట్స్ డ్రామా ఏ మలుపు తిరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.

# వన్డేల్లో పంత్ ఆడటం ఇక కష్టమే.. భారత జట్టు సెలెక్షన్‌పై మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు వైరల్!



హైదరాబాద్ పెన్ పవర్: భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ వైట్ బాల్ కెరీర్‌పై సెలెక్టర్లు ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చేశారని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా బాంబు పేల్చాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ నుంచి పంత్‌ను తప్పించడం, అదే సమయంలో ఇరానీ కప్ కోసం రెస్ట్ ఆఫ్ ఇండియా (ఆర్ఓఐ) కెప్టెన్‌గా ప్రకటించడం వెనుక ఉన్న అసలు నిజాలను జియోస్టార్ (జీఐఓహెచ్) వేదికగా విశ్లేషించాడు.

**ఆడకుండానే గుడ్ బై చెప్పేశారు:**

రిషభ్ పంత్ కేసు చాలా విచిత్రమైనది.. టెస్ట్ క్రికెట్‌లో అతడు టీమిండియాకు అత్యంత కీలకమైన ఆటగాడు (వైస్ కెప్టెన్సీ పోయినప్పటికీ).. కానీ వన్డే క్రికెట్ విషయానికి వస్తే మాత్రం.. అసలు మ్యాచ్‌లు ఆడకుండానే సెలెక్టర్లు అతడికి గుడ్ బై చెప్పేశారని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో పంత్ సేవలను వాడుకోవాలని భావిస్తున్న సెలెక్షన్ కమిటీ, వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అతడికి డోర్స్ క్లోజ్ చేసినట్లే కనిపిస్తోందన్నాడు. గడిచిన నాలుగేళ్లలో పంత్ ఆడిన కేవలం ఒకే ఒక్క వన్డే కాగా, 2024 టీ20 వరల్డ్ కప్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్ జట్టులోనూ అతడు స్థానం కోల్పోయాడు.

**వరల్డ్ కప్ 2027 ప్లాన్స్.. గిల్ కెప్టెన్:**

2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ప్రణాళికలు వేస్తోందని ఆకాష్ చోప్రా తెలిపాడు. విండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శుభమన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు జట్టులో కొనసాగుతున్నారు. శ్రేయస్ అయ్యర్ ఆసియా గేమ్స్ లో టీ20 జట్టుకి కెప్టెన్ గా ఉండటంతో కేఎల్ రాహుల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇక పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ ఆప్షన్‌గా రేసులోకి వచ్చాడు.

**జైస్వాల్ వర్సెస్ గైక్వాడ్.. ఆకిబ్ నబీపై నజర్:**

భారత జట్టులో రిజర్వ్ ప్లేయర్ల కోసం తీవ్ర పోటీ నెలకొందని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

రేసులో ఓపెనర్లు: యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌ల మధ్య విండీస్ సిరీస్‌లో తీవ్ర పోటీ ఉంటుందని, వీరికి వచ్చిన అవకాశాలను మిస్ చేసుకోకూడదని చూస్తున్నారు.

ఆకిబ్ నబీ ఎంట్రీ: సుదీర్ఘకాలంగా బెంచ్‌కే పరిమితమైన పేస్ బౌలర్ ఆకిబ్ నబీకి ప్లేయింగ్ ఎలెవన్ లో అవకాశం వస్తే చూడాలని ఉంది.

భారత్, వెస్టిండీస్ మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 30న గౌహతిలో రెండో వన్డే, అక్టోబర్ 3న న్యూ చండీగఢ్‌లో ఆఖరి వన్డే జరగనున్నాయి.

# రోహిత్‌తో రచ్చ.. లక్ష్మణ్‌తో వార్: అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ వేటు!



హైదరాబాద్ పెన్ పవర్: 2027 వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత క్రికెట్‌లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను బాధ్యతల నుంచి తప్పించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. మూడేళ్లలో నాలుగు ఐసీసీ ఫైనల్స్ చేరి, మూడు ట్రోఫీలు అందించిన ఘనమైన రికార్డు అగార్కర్ ప్యానెల్‌కు ఉన్నప్పటికీ, బోర్డుతో పెద్దలతో తీవ్ర విభేదాలు రావడంతోనే అతడిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**రోహిత్ తొలగింపుకు ప్లాన్.. అగార్కర్‌కు రివర్స్ షాక్:**

ఇంగ్లాండ్ తో సిరీస్ ముగిసిన వెంటనే రోహిత్ శర్మను వన్డేల నుంచి తప్పించాలని అజిత్ అగార్కర్ చూశాడు. 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా యశస్వి జైస్వాల్‌ను వన్డేల్లో ఓపెనర్‌గా సిద్ధం చేయాలని, అందుకే రోహిత్‌కు రెస్ట్ ఇవ్వాలని భావించాడు.

ప్రజ్ఞాన్ ఓజాతో కబురు: రోహిత్ శర్మకు అత్యంత ఆప్తుడైన సౌత్ జోన్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజాతో ఈ విషయాన్ని రోహిత్‌కు చెప్పించారు.

పెద్దలకు కంప్లైంట్: 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని పట్టుదలతో ఉన్న రోహిత్ శర్మ, బీసీసీఐలోని ఒక పవర్‌ఫుల్ అడ్మినిస్ట్రేటర్‌ను కలిసి సెలెక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

అగార్కర్‌కు చెప్పకుండానే ప్రకటన: అగార్కర్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండానే బీసీసీఐ.. రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలను ఖండిస్తూ అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఇది తనను తీవ్రంగా అవమానించడమేనని అజిత్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**వీవీఎస్ లక్ష్మణ్‌తో అగార్కర్ డైరెక్ట్ వార్:**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో అజి అగార్కర్‌కు కూడా పొసగడం లేదని వార్తలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి.

ఆసియా గేమ్స్ వివాదం: ఆసియా గేమ్స్‌కు మెయిన్ టీమ్‌ను పంపాలా వద్దా అనే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. లక్ష్మణ్ అత్యుత్తమ జట్టును పంపాలని కోరగా, ఆసియా గేమ్స్‌కు ద్వితీయ శ్రేణి జట్టు సరిపోతుందని అగార్కర్ పేర్కొన్నాడు.

ఇండియా ఏ షెడ్యూలింగ్ పై రచ్చ: శ్రీనగర్‌లో జరిగే ఇరానీ కప్, పుదుచ్చేరిలో జరిగే ఇండియా-ఎ మ్యాచ్‌ల తేదీలు ఒకేసారి రావడంపై వీవీఎస్ లక్ష్మణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆటగాళ్ల గాయాల జాబితా మీడియాకు లీక్ కావడం కూడా ఇద్దరి మధ్య గొడవ మరింత పెరిగేలా చేసింది.

**రివ్యూ మీటింగ్‌కు దుమ్మా.. కథ ముగిసింది:**

ఇంగ్లాండ్ పర్యటన డిజాస్టర్ కావడంపై చర్చించేందుకు ముంబైలో జరిగిన అత్యంత కీలకమైన బీసీసీఐ రివ్యూ మీటింగ్‌కు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హాజరుకాకపోవడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో బోర్డు పెద్దలు అగార్కర్‌ను తప్పించి, కొత్త చీఫ్ సెలెక్టర్‌ను నియమించాలని ఫిక్స్ అయ్యారు. దిగ్గజ ప్లేయర్ల రిటైర్మెంట్ లేదా కొనసాగింపు బీసీసీఐ బోర్డు చేతుల్లోనే ఉంటుందని, సెలెక్టర్లకు ఆ అధికారం లేదనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# బయోపిక్స్ లో అనుష్క శెట్టికి అవకాశమే లేదా?





దక్షిణాది చిత్రసీమలో లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న నటి అనుష్క శెట్టి. నాయికా ప్రాధాన్యమున్న చిత్రాలకు చిరునామాగా బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాసిన ఘనత స్వీటీది. -అరుంధతి-, -బాహుబలి-, -భాగమతి లాంటి సినిమాలతో గంభీరమైన నటనను ప్రపంచానికి చాటిచెప్పిన అనుష్క కెరీర్‌లో పెద్ద లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత ట్రెండ్‌గా మారిన బయోపిక్ చిత్రాల్లో ఇప్పటివరకు అనుష్కకు అవకాశం రాకపోవడం..కనీసం ఆమె పేరు పరిశీలనలోకి కూడా లేకపోవడం విచారకరం.

కొన్నేళ్లుగా భారతీయ చిత్ర పరిశ్రమలో బయోపిక్స్ హవా నడుస్తోంది. క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు , చారిత్రక నటీమణుల నిజ జీవిత కథలను వెండితెరపై ఆవిష్కరించేందుకు దర్శక, నిర్మాతలు పోటీ పడుతున్నారు. తోటి కథానాయికలు నిజ జీవిత పాత్రల్లో ఒదిగిపోతూ జాతీయ అవార్డులు, ప్రశంసలు అందుకుంటుంటే? అనుష్క లాంటి సీనియర్ పేరు ఏ బయోపిక్ రేసులో ఎక్కడా వినిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.గతంలో అనుష్క రుద్రమదేవి చిత్రంలో కాకతీయ వీరనారిగా నటించినా? అది చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాటిక్ యాక్షన్ డ్రామాగా మాత్రమే నిలిచింది తప్ప స్వచ్ఛమైన బయోపిక్‌గా గుర్తింపు పొందలేదు. నిజమైన వ్యక్తిత్వాలు, కాలానికి తగిన మానవీయ కోణాలు, మానసిక సంఘర్షణలతో కూడిన బయోపిక్ పాత్రలు స్వీటీ ఖాతాలో పడలేదు. ఇండస్ట్రీలో ప్రాజెక్టుల ఎంపిక విషయంలో అనుష్కను లార్జర్ ద్యాన్ లైఫ్, ఫాంటసీ, రాయల్ పాత్రలకే పరిమితం చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోంది.ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అనుష్క ఇటీవలి కాలంలో సినిమాల ఎంపికలో వేగం తగ్గించి సెలెక్టివ్‌గా వ్యవహరిస్తుంది. మరోవైపు దర్శకులు కూడా ఆమె స్టార్‌డమ్‌కు తగ్గ బయోపిక్ స్క్రిప్ట్‌లను రూపొందించడంలో విఫలమవుతున్నారు. అనుష్క గంభీరమైన రూపంతో పాటు -విక్రమార్కుడు-, -వేదం- లాంటి చిత్రాల్లో చూపించిన వైవిధ్యమైన నటనను మర్చిపోయి కాస్ట్యూమ్ డ్రామాలకే ఆలోచించడం దర్శకుల దృష్టి లోపంగానే భావించాలి.నటిగా అనుష్క సామర్థ్యం ఎలాంటిందో? ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. -సైజ్ జీరో- కోసం శరీరాన్ని మార్చుకున్న తీరు, -వేదం-లో సరోజగా చూపించిన భావోద్వేగాలు ఆమెలోని నటనా పటిమకు నిదర్శనాలు. నిజ జీవిత పాత్రను భుజాలపై మోసి దానికి ప్రాణప్రతిష్ట చేయగల అన్ని అర్హతలు, ఆత్మవిశ్వాసం ఆమెకు పుష్కలంగా ఉన్నాయి. అయినా? గొప్ప బయోపిక్‌లో నటించే అవకాశం అనుష్క తలుపు తట్టకపోవడం టాలీవుడ్‌లోనే కాక సౌత్ ఇండియాలోనే ఒక లోటుగా చెప్పొచ్చు.అనుష్క శెట్టి లాంటి దిగ్గజ నటి కెరీర్ పరిపూర్ణం కావాలంటే ఆమె ఖాతాలో క్లాసిక్ బయోపిక్ చేరడం అవసరం. ఇప్పటికైనా దర్శక, రచయితలు మూస ధోరణి పాత్రలకే పరిమితం కాకుండా అనుష్క నటనా పరిణతికి సరిపోయే బయోపిక్ కథలతో ముందుకు రావలసి ఉంది. లేడీ సూపర్‌స్టార్‌గా చరిత్ర సృష్టించిన అనుష్క శెట్టి గొప్ప నిజ జీవిత పాత్ర ద్వారా వెండితెరపై మళ్లీ విశ్వరూపం చూపించాలని అభిమానులు, సినీ ప్రేమికులు ఆశిస్తున్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965